దినపత్రిక

# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

శనివారం, నవంబర్ 30, 2024 | సంపుటి - 20 | సంచిక 61 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

2- 12 - 2024 | 21 | 74 | పేజీలు : 12+12 వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## ఓ వైపు ప్రభుత్వ విజయోత్సవాలు.. మరోవైపు బూటకపు
# ఎన్‌కౌంటర్
### ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, (నినాదం)**

కాంగ్రెస్ సర్కారుపై బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహిస్తుంటే.. మరోవైపు ఈ బూటకపు ఎన్ కౌంటర్ ఏంది? అని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు అరెస్టులు, నిర్బంధాలు, కంచెలు, ఆంక్షలు.. మరోవైపు బూటకపు ఎన్ కౌంటర్‌లు రాష్ట్రంలో అశాంతిని రేపుతున్నాయని అన్నారు.

2 వ పేజిలో..

## 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు



**హైదరాబాద్,**
9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉంది. హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది.

మిగతా 5వ పేజిలో..

## పోలీస్ కిష్టయ్య కుటుంబానికి
# ఎమ్మెల్సీ కవిత భరోసా..

**హైదరాబాద్, (నినాదం)**



మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్సీ కవిత ఆయన భార్య పద్మావతి, కుమారుడు రాహుల్‌ను కలిశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవిత తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

3

## సీఎంఆర్ఎఫ్‌లో
# కొత్త రికార్డు



**ఏడాదిలోనే రూ.830 కోట్ల సాయం.. ముఖ్యమంత్రి రేవంతన్న ఔదార్యం**

- **1.66 లక్షల కుటుంబాలను ఆదుకున్న ప్రజా ప్రభుత్వం**
- **పుట్టుకతో వినికిడి లోపం ఉన్న చిన్నారులకు పునర్జన్మ**
- **గతంలో సీఎంఆర్ఎఫ్‌లో జరిగిన అవకతవకలకు చెక్**

- హైదరాబాద్,

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం... అత్యవసర వైద్య చికిత్స అవసరమైతే సాయం అందించటంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రికార్డు నెలకొల్పారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే దాదాపు రూ. 830 కోట్లు సీఎంఆర్ఎఫ్ విడుదల చేశారు. రాష్ట్రంలోని 1,66,000 పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్తో లబ్ధి పొందాయి. 2018 నుంచి 2023 వరకు అయిదేండ్లలో అప్పటి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2400 కోట్ల సాయం అందించింది. అప్పటి ప్రభుత్వం సగటున ఏడాదికి రూ. 480 కోట్లు ఖర్చు పెడితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క ఏడాదిలోనే రూ. 830 కోట్లు సాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రజలకు ఆపదలు వచ్చినా, విపత్తులు సంభవించినా ఆదుకునేందుకు నేనున్నానంటూ.. అభయ హస్తం అందించారు. ఈ ఏడాది ఇచ్చిన రూ. 810 కోట్లలో రూ. 590 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించటం గమనార్హం.

మిగతా 2 వ పేజిలో..

## రైతు భరోసాపై సీఎం కీలక ప్రకటన

ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం బకాయి పెట్టిన రైతుబంధును తమ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే రూ. 7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు మావోయిస్టులు మృతి
- ఎన్‌కౌంటర్ మృతుల్లో కీలకనేత
- భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం

తెలంగాణలోని ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఏటూరు నాగారం మండలం చెల్పాక అటవీ ప్రాంతంలో తెలంగాణ గ్రే హౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున మావోయిస్టులకు పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మృతి చెందిన వారిలో కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న(35), ఏగోళపు మల్లయ్య అలియాస్ మధు,(43), ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సాకి జమున (23), జైసింగ్(25), కిషోర్(22), కామేష్(23) ఉన్నట్లు గుర్తించారు. అలాగే రెండు ఏకే 47, మూడు 303రైఫిల్స్, ఎస్‌బీబీఎల్ గన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏటూరు నాగారం, మహాదేవ్‌పూర్ ఏరియా డీవీసీఎం కార్యదర్శి మృతి చెందారు.

- ములుగు ప్రతినిధి, (నినాదం)



**విషప్రయోగం చేశారనే అనుమానాలు...**

ములుగు జిల్లా ఏటూరునాగరం ఏజెన్సీ అటవీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్ పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈ ఎన్‌కౌంటర్‌పై అనుమానాలు ఉన్నాయని, అన్నంలో విష ప్రయోగం జరిగినట్లు వారు ఆరోపిస్తున్నారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో శవ పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి చే విచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణరావు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం కాలంలో మళ్లీ





## దండకారణ్యంతో తుపాకుల మోత...

02 ఉలిక్కిపడ్డ రాష్ట్ర సరిహద్దు పల్లెలు..
ములుగు ఏజెన్సీలో భారీ ఎన్‌కౌంటర్

- కీలకనేతతో పాటు ఏడుగురు మావోల మృతి
- వారోత్సవాలకు ముందు రోజే భారీ మూల్యం
- మావోలకు కలిసి రాని ములుగు సరిహద్దు ప్రాంతాలు

## ఏడాది గడువు
# ఇచ్చాం..
02

### అయినా ఇలా చేస్తే ఎలా..
సీఎం రేవంత్‌పై కిషన్‌రెడ్డి ధ్వజం



**హైదరాబాద్,** బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ ఆదివారం చార్జ్‌షీట్ విడుదల చేసింది. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ 6అబద్ధాలు..66 మోసాల పేరుతో చార్జ్‌షీట్‌లో వివరించారు. బీజేపీ కార్యాల యంలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పిం చారు. వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మాట తప్పారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది కాలంలో నెరవేర్చలేదని ఆక్షేపించారు.

## బియ్యం ఎగుమతి కోసమే ..
**మంత్రి మనోహర్**



**అమరావతి** : వైసీపీ పాలనలో కాకినాడ పోర్టును లాక్కుని యదేచ్ఛగా బియ్యం అక్రమ రవాణాను కొనసాగించారని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టు నుంచి మూడేళ్లలో కోటీ 31 లక్షల టన్నులు ఎగుమతి చేశారని వెల్లడించారు. కాకినాడలో మూడేళ్లలో చేసిన బియ్యం ఎగుమతి విలువ రూ. 48,537 కోట్లని వివరించారు.

## ఆ ఒప్పందాలు బయటపెట్టాలి
**సీఎంకు తమ్మినేని వీరభద్రం సవాల్**



**సిద్దిపేట,:** లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న దొంగ ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. గజ్వేల్ పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మూడో మహాసభ ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరయ్యారు.

2వ పేజిలో..

## సీఎంకి ప్రశాంత్ రెడ్డి
# సవాల్
### రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ



**నిజామాబాద్ ,**
తెలంగాణలోని రైతులకు రైతుబంధును ఎగ్గొట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనమన్నారు. అయితే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రైతుబంధు పథకం కింద రైతులకు నగదు ఇవ్వకుంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని వేముల ప్రశాంత్ రెడ్డి జోస్యం చెప్పారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం అంతు ప్రజలే చూస్తారన్నారు.

2వ పేజిలో..

## ఆ నిర్మాత, దర్శకుడిని ఎందుకు సన్మానించలేదు
### బుద్దా వెంకన్న



**విజయవాడ,**మాజీ సీఎం జగన్ , దర్శకుడు రాంగోపాల్ వర్మలపై తీవ్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు. ఆదివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. అనాడు విర్రవీగిన రాంగోపాల్ వర్మ ఇప్పుడు భయపడి పారిపోయారని, జగన్ ప్రభుత్వం సహకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్‌లను కించపరిచేలా సినిమాలు తీశారని విమర్శించారు.

2వ పేజిలో..

## రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి

**తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగునీరు అందే ప్రాజెక్టు చేపట్టాలి**

- **10 నెలలలో 50వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం**
- **లక్ష మందితో 4న పెద్దపల్లిలో బహిరంగ సభ**
- **నీటిపారుదల ప్రాజెక్టులు, పౌరసరఫరాల విభాగంపై సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్**

02



పెద్దపల్లిప్రతినిధి, (నినాదం):
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అత్యధికంగా రైతులు 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించారని పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# భారీ ఎన్‌కౌంటర్



## దండకారణ్యంతో తుపాకుల మోత..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గత కొంత కాలంగా నిశ్శబ్దంగా ఉన్న దండకారణ్యం ఒక్కసారిగా తుపాకుల మోతతో దద్దరిల్లిపోయింది. పదేళ్ల క్రితం వరకు తెలంగాణలోని దండకారణ్యాన్ని షెల్టర్ జోన్‌గా ఎంచుకున్న మావోయిస్టులు చత్తీష్‌గడ్‌కు మకాం మార్చి అక్కడి నుంచే కార్యకలాపాలు కొనసాగించారు. పదేళ్లుగా తూర్పు సరిహద్దు గ్రామాల్లో ఎలాంటి అలజడి కన్పించలేదు. కానీ ఇటీవలి కాలంలో తెలంగాణ రాష్ట్రంలోకి మావోయిస్టులు అడుగుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారనే సమాచారంతో తెలంగాణ పోలీసులు అడవులను జల్లెడ పడుతున్నారు. అయితే డిసెంబర్ 02నుంచి 09వరకు కొయ్యూర్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన అగ్రనేతల స్మారకంగా పీఎల్‌జీఏ వారోత్సవాలకు శ్రీకారం చుట్టిన మావోయిస్టులు ఈసారి తెలంగాణాలో ఘనంగా నిర్వహించేందుకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో వారోత్సవాలకు ఒక్కరోజు ముందే మావోయిస్టు పార్టీ బారీ మూల్యం చెల్లించుకుంది. రాష్ట్ర సరిహద్దు ములుగు జిల్లా ఏటూరు నాగారం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. సరిహద్దుల్లో మావోల కదలికలు ఉన్నట్లు సమాచారం మేరకు తెలంగాణ గ్రే హౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు కీలక నేత మహదేవ్‌పూర్, ఏటూరు నాగారం ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు అలియాస్ పాపన్నతో పాటు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌తో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి.

**దళ కమాండర్ తో పాటు ఏడుగురు నక్సల్స్ మృతి....**
ములుగు జిల్లా ఏటూరునాగారం చల్పాక సమీపంలోని అటవీప్రాంతంలో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. తెలంగాణ గ్రే హౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ చేపట్టిన జాయింట్ ఆపరేషన్‌లో మావోస్టులకు భద్రతా బలగాలకు మధ్య బారీగా ఎదురుకాల్పులు జరిగాయి, ఈ కాల్పుల్లో మావోయిస్టు కీలక నేత ఏటూరునాగారం,మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు అలియాస్ పాపన్నతో పాటు మరో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన ఒక దళాన్ని పూర్తిగా కోల్పోయినట్లు తెలుస్తోంది.

**మందుపాతర పేలిన చోటే...**
కొన్నేళ్ల క్రితం ఏటూరు నాగారం చల్పాక సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు మందుపాతర పేల్చిన చోటే ఈ బారీ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తోంది. కూంబింగ్‌కు వెళ్తున్న పోలీసుల జీపు మందుపాతర పేలి తునాతునకలు అయింది. జీపులో ఉన్న పోలీసుల మృతదేహాలు చెల్లాచెదురయ్యాయి. చెట్టుకోపుట్టకో మృతదేహాలు అవయమాలు పడిపోయిన సంఘటన ఆనాడు సంచలనం రేపింది. తిరిగి అదే ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగడం ఏడుగురు మావోస్టులు మృతి చెందడంతో నాటి చేదు ఘటనను గుర్తు చేసుకుంటున్నారు.

**వారోత్సవాలకు ఒక రోజు ముందే...**
కొయ్యూర్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ముగ్గురు అగ్ర నేతల స్మారకంగా మావోయిస్టు పార్టీ పీఎల్‌జీఏ వారోత్సవా లను ప్రతి ఏటా నిర్వహిస్తోంది. గతంలో తెలంగాణ రాష్ట్రంలోనూ వారోత్సవాలు నిర్వహించిన మావోయిస్టులు చత్తీష్‌గడ్‌కు మకాం మార్చిన తర్వాత తెలంగాణాలో వారోత్సవాల నిర్వహణ కష్టతరంగానే ఉండేది. చత్తీష్‌గడ్‌లో నిర్బంధం పెరిగి తెలంగాణ రాష్ట్రాన్ని షెల్టర్ జోన్‌గా మార్చుకోవాలని ప్రయత్నాలు చేస్తున్న మావోయిస్టు పార్టీ ఈసారి తెలంగాణ రాష్ట్రంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలనే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈక్రమంలో జయశంకర్ భూపాలపల్లి , ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో బ్యానర్లు, వాల్ పోస్టర్లు,కర పత్రాలను విడుదల చేసి వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అయితే సోమవారం నుంచి వారోత్సవాలు ఉండగా ఆదివారం బారీ ఎన్‌కౌంటర్ జరుగడం ఒక దళం పూర్తిగా మట్టుబెట్టుకు పోవడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బతగినట్లు అయింది.

**కలిసి రాని ములుగు జిల్లా సరిహద్దు...**
గత కొద్దినెలలుగా తెలంగాణ రాష్ట్రంలోకి అడుగుపెట్టాలని ప్రయత్నం చేస్తున్న మావోయిస్టులు ఎంచుకున్న ములుగు జిల్లా ఆపార్టీకి కలిసి రావడం లేదనే పలువరు చర్చించుకుంటున్నారు. గత కొంత కాలంగా ములుగు జిల్లా సరిహద్దుల్లోనే మావోయిస్టు కదలికలు కన్పిస్తున్నాయి. చత్తీష్‌గడ్ నుంచి తెలంగాణలోకి రావాలని చూస్తున్న మావోయిస్టులు తరచూ తమ ఉనికిని చాటుకునే ప్రయత్నాలు కూడా ఈ జిల్లా కేంద్రంగానే చేశారు. ఇటీవల మావోయిస్టులు ములుగు జిల్లా వాజేడులో ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు అన్నదమ్ములను దారుణంగా నరికి చంపి లేఖను వదిలి వెల్లారు. దీంతో పోలీసులు అప్రమత్తమై బారీ కూంబింగ్ చేపట్టారు.అయితే గతంలో ములుగు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సాగర్ అనే మావోయిస్టు మృతి చెందగా తాజాగా ఆదివారం ఏడుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడంతో జిల్లా సరిహద్దు మావోయిస్టులకు కలిసి రావడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఎన్‌కౌంటర్‌ల తెలంగాణగా మార్చేసిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేంద్ర హెూం మినిస్టర్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణాలో ఆపరేషన్ కగార్‌ను అమలు పరిచే విధంగా సన్నాహాలు చేస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. అడవిలో పోలీసు శోధన పేరుతో నిత్యం నిర్బంధాలను అమల్పరుస్తూ ఎన్‌కౌంటర్‌ల పేరుతో కాల్చి చంపడాన్ని పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై హత్యానేరం నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**లొంగిపోమ్మంటే కాల్పులు జరిపిండ్లు...శబరీష్, జిల్లా ఎస్పీ**
పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు మావోయిస్టులు తారసపడ్డారని, వారిని లొంగిపోవాలని పలు మార్లు హెచ్చరించినా కాల్పులు ఆపలేదని జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. ములుగు జిల్లా వాజేడులో ఇద్దరు అమాయకులను మావోయిస్టులు హత్య చేసిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పెట్రోలింగ్, తనిఖీలను ముమ్మరం చేశామని తెలిపారు.ఈ క్రమంలో ఆదివారం ఉదయం పెట్రో లింగ్ టీంకు సుమారు 10నుంచి 15మంది మావోయిస్టులు తారసపడ్డారని, పోలీసులను చూసికాల్పులు జరిపారన్నారు. లొంగిపోవాలని హెచ్చరించినా కాల్పులు ఆపకపోవడంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరుపాల్సి వచ్చిందన్నారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో గాలించగా ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలు, ఆయుధాలు లభ్యమైన ట్లు తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలువాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కాగా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. సోమవారం మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించే అవకాశాలు ఉన్నాయి.

## ఏడాది గడువు ఇచ్చాం..

కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. కాంగ్రెస్ విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని చెప్పారు. విజయోత్సవాల కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అలవికానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్‌కు ఏడాది గడువు ఇచ్చామన్నారు. ఏడాది గడిచినా రుణమాఫీ అందరికీ పూర్తి కాలేదని కిషన్‌రెడ్డి తెలిపారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అహం కారిపూరిత వైఖరినే ముఖ్యమంత్రి ఫాలో అవుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభు త్వం నేరుగా 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నుంచి నిధులు ఇస్తుందని..ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఇక కాంగ్రెస్‌కు ప్రజా ఉద్యమాల ద్వారానే బుద్ధిచెప్పాలని హెచ్చరించారు.

## ఓ వైపు ప్రభుత్వ విజయోత్సవాలు..

అన్ని వర్గాలను మోసం చేసి ఆరు గ్యారెంటీలను అటకెక్కించారని హరీష్‌రావు ఆరోపించారు. ఏడో గ్యారెంటీగా డబ్బా కొట్టిన ప్రజాస్వామ్య పాలనకు సైతం విజయవంతంగా తూట్లు పొడిచారని ఆయన ఎద్దేవా చేశారు. బూటకపు వాగ్ధానాలు, బూటకపు ఎన్‌కౌంటర్‌లు అంటూ మండిప డ్డారు. కాగా ములుగు జిల్లాలో ఇవాళ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగా యి.ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఈ ఘటనలో ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35) తోపాటు అతని దళ సభ్యులు మృతిచెందారు. మృతుల్లో ఏటూరు నాగారం మహదేశ్‌పూర్ కార్యదర్శి ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు (43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సకి జమున (23), జైసింగ్ (25),కిశోర్ (22), కామేశ్ (23) ఉన్నారు.ఘటనా స్థలంలో రెండు ఏకే 47 రైఫిల్స్,పెద్దమొత్తం ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 14 ఏండ్ల తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ కావడం విశేషం.

# సీఎంఆర్ఎఫ్‌లో కొత్త రికార్డు

ఆరోగ్య శ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాలకు ఖరీదైన వైద్యం అవసరమైతే ప్రజా ప్రతినిధుల సిఫారసు మేరకు ప్రభుత్వం ఈ సాయం అందిస్తుంది. కొన్ని వ్యాధులకు జిల్లా స్థాయిలో అవసరమైన వైద్య చికిత్స సదుపాయం అందుబాటులో లేక హైదరాబాద్? లోని పెద్ద ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. ఖరీదైన వైద్యం చేయించుకునే స్తోమత లేక ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలతో ముందుగానే సీఎం సహాయ నిధిని ఆశ్రయిస్తారు. అటువంటి సందర్భాల్లో నిమ్స్? తో పాటు ఎంఎన్? జే క్యాన్సర్ ఆసుపత్రి, నిలోఫర్, ఈఎన్ టీ, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో చికిత్సలకు అయ్యే అంచనా ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. సీఎం సహాయ నిధి నుంచి సంబంధిత ఆసుపత్రికి ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) జారీ చేస్తుంది. ఈ ఎల్‌వోసీల జారీలోనూ సీఎం తన ఉదారతను చాటుకున్నారు. ఈ ఏడాదిలోనే 13 వేల మందికి ఎల్ వోసీ లు జారీ చేసింది. సుమారు రూ. 240 కోట్ల ఎల్‌వోసీలు మంజూరు చేశారు. ఇందులో అత్యధికంగా చిన్న పిల్లలకు అవసరమయ్యే ఆపరేషన్లు, చికిత్సలకు కేటాయించారు. ప్రాణాపాయంలో ఎవరున్నా సరే.. వైద్య చికిత్స అత్యవసరమని గుర్తించిన ప్రజా ప్రభుత్వం ఎల్వోసీల జారీని వేగవంతం చేసింది. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే ఎల్వోసీ ఇచ్చే ఏర్పాట్లు చేసింది. ఒక్కరోజు కూడా ఆలస్యం చేయవద్దని, ఆదివారంతో పాటు సెలవు దినాల్లో కూడా ఎల్‌వోసీలు క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించటం గమనార్హం.గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులకు కూడా అవినీతి చీడ పట్టుకుంది. పేదల పేరిట మెడికల్ బిల్లులు సృష్టించి నిధులను దిగమింగే దందా వెలుగులోకి వచ్చింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంఆర్ఎఫ్ అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసింది. పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను కూడా ఆన్‌లైన్ లోకి తెచ్చింది. మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా దరఖాస్తుదారులే తమ సీఎంఆర్ఎఫ్ సాయం ఏ దశలో ఉందో.. ఎప్పటికప్పుడు స్టేటస్‌ను తెలుసుకునేలా ఆన్‌లైన్ వ్యవస్థను రూపొందించారు.

గతంలో కొందరు ప్రజాప్రతినిధుల ఆఫీసుల్లో పని చేసిన సిబ్బంది సీఎంఆర్ఎఫ్ చెక్కులు తమ ఖాతాల్లో వేసుకున్నారు. అటువంటి లొసుగులకు అడ్డుకట్ట వేసేందుకు ఏకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులపై లబ్దిదారుల పేర్లతో పాటు వారి బ్యాంక్ ఖాతా నంబర్‌ను రేవంత్ సర్కారు ముద్రిస్తోంది. హాస్పిటల్స్ వెరిఫికేషన్ ప్రక్రియను కఠినతరం చేసి, దొంగ బిల్లులతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేయడాన్ని నిరోధించింది. నిజమైన అర్హులకు మాత్రమే సీఎం సహాయ నిధి అందే ఏర్పాట్లు చేసింది.

**ఆ పిల్లలకు పునర్జన్మ**

పుట్టుకతోనే ఈఎన్‌టీ(మూగ, చెవుడు) సమస్యలతో పుట్టే పిల్లలకు 6 ఏండ్ల లోపల శస్త్రచికిత్సలు చేయించాల్సి ఉంటుంది. అవసరమైన వినికిడి పరికరాలు అమర్చాల్సి ఉంటుంది. లేకుంటే వారు జీవితాంతం మూగ వారిగా ఉండిపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఈ ఆపరేషన్ల ఖరీదు లక్షల్లో ఉండడంతో పేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఆపరేషన్లు చేయించుకోలేకపోతున్నారు. అలాంటి పిల్లలు జీవితాంతం చెవులు వినపడక, మాటలు రాని అభాగ్యులుగా ఉంటున్నారని తొలి సమీక్ష సమావేశాల్లోనే వైద్యారోగ్య శాఖ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన ముఖ్యమంత్రి తెలంగాణలో భవిష్యత్తు తరాల్లో చెవిటి, మూగ పిల్లలు ఉండకూడదని, అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఎంత ఖర్చయినా ప్రభుత్వమే అలాంటి పిల్లలకు ఛికిత్సలు చేయాలని ఆదేశించారు. ఎల్‌వోసీలు ఇచ్చి అటువంటి పిల్లలను ఆదుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 87 మంది పిల్లలకు ఎల్‌వోసీ ఇచ్చి ఆపరేషన్లు ఇచ్చారు. ఇది తమ పిల్లలకు రేవంతన్న ఇచ్చిన పునర్జన్మ అని పిల్లల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి

అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభు త్వం రూ.500ల బోనస్ చెల్లిస్తుందన్నారు. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు , సకాలంలో డబ్బులు చెల్లిస్తున్నా మన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి వంద శాతం ధాన్యం డబ్బులు చెల్లించాలని మంత్రి అధికారు లను ఆదేశించారు. సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా సేకరిం చాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాల న్నారు. వచ్చే ఏడాది రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. తక్కువ ఖర్చుతో రైతులకు సాగు నీరు అందించే పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఉత్తమ్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్‌అండ్‌ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు. గౌరవెల్లి కాల్వ పనులు త్వరగా చేపట్టేలా స్థానిక రైతులతో మాట్లాడి కోర్టు కేసు విత్ డ్రా చేయించాలని మంత్రి ప్రజాప్రతినిధులను కోరారు. పత్తిపాక రిజర్వాయర్ రూ. 2950 కోట్ల తొ 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్, నిర్వహణకు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.వరదల కారణంగా దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేసి వచ్చే వానకాలం నాటికి పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రాజెక్టులలో సాగు నీరు ఎంత ఉందో, యాసంగి పంటకు ఎంత విడుదల చేస్తాం అనే అంశంపై సమగ్ర ప్రణాళిక తయారు చేసి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగయువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నా మన్నారు. సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయ వంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. పోతారం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు. ప్రభుత్వం 2740 కోట్లు విడుదల చేసి మరో మూడు లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి చేసింద న్నారు. గత ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించ లేకపోయిందని, ప్రతిపక్షాలు అనేక ఆటంకాలు సృష్టించిన ప్పటికీ విజయవం తంగా పరీక్షలు నిర్వహించామని అన్నారు. డిసెంబర్ 4న జరిగే ముఖ్య మంత్రి సభకు పెద్ద ఎత్తున రైతులు, యువత మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు ముఖ్యమంత్రి సభను విజయ వంతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠ శాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతా ధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానెళ్ళ ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. గౌరవెల్లి, గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుం ట విజయ రమణారావు,రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ , కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, రెవెన్యూ , నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై సీఎం రేవంత్ కీలక ప్రకటన

**హైదరాబాద్:** రైతులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభవార్త తెలిపారు. రైతు భరోసాను కొనసాగిస్తామని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తామని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దని చెప్పారు. వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తుందన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు. ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొదని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.2023 వానాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.

రైతు భరోసాను కొనసాగిస్తాం..

"రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35 లక్షలమంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దు" అని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

### యాత్రల పేరిట భారీ మోసం..

## ఆఫర్స్ పేరుతో కోట్లలో ...



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. పర్యాటక క్షేత్రాలకు పంపిస్తామని ఓ సంస్థ బాధితులను మోసం చేసింది. ఈ సంఘటన హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో బయటపడింది. బాధితులను మోసం చేసి భారీగా వసూళ్లకు ఓ కేటుగాడు పాల్పడ్డాడు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం బయటకు వచ్చింది. పోలీసుల విచారణలో విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. వివరాల్లోకి వెళ్తే.. ఉప్పల్‌లో ఉండే శ్రీ గాయత్రి టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ విహార యాత్రల పేరుతో సుమారు 15 కోట్ల మేర భారీ మోసానికి పాల్పడింది. ప్రముఖ పుణ్యక్షేత్రాల పేరుతో శ్రీ గాయత్రి టూర్స్ ట్రావెల్స్ భారీగా ఆఫర్లను ప్రకటించింది. పలు ఆఫర్ల పేరుతో కోట్లల్లో వసూళ్లకు పాల్పడింది. ఉప్పల్ కళ్యాణపురిలో భరత్ కుమార్ అనే వ్యక్తి శ్రీ గాయత్రి టూర్స్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నారు. మానససరోవరం, ఇతర టూర్స్ పేరిట సోషల్ మీడియాలో భారీగా పబ్లిసిటీ చేసుకుంటూ గత ఐదేళ్ల నుంచి దాదాపు రూ. 15 కోట్లను శ్రీ గాయత్రీ ట్రావెల్స్ నిర్వాహకుడు భరత్ కుమార్ వసూళ్లు చేశాడు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక తమిళనాడుకు చెందిన యాత్రికుల వద్ద భారీగా వసూళ్లకు పాల్పడ్డాడు. ఇప్పుడు.. అప్పుడు అంటూ గత మూడేళ్ల నుంచి కరోనా పేరు చెప్పి మాయగాడు తప్పించుకు తిరుగుతున్నాడు. బాధితుల నుంచి తీసుకున్న డబ్బులు ఇవ్వకపోవడం, మాయమాటలు చెబుతూ రేపు మాపంటూ టూర్‌లకు వెళ్తారని నిర్వాహకుడు మోసం చేశాడు. ఒక్కొక్కరి నుంచి రూ. 2 నుంచి రూ. 3 లక్షల వరకు వసూళ్లు చేశాడు. ఈ కేటుగాడి చేతిలో సుమారు 500 మందికి పైగా బాధితులు మోసపోయారు. మోసపోయామని గ్రహించిన బాధితులు ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిర్వాహకుడు భారత్ కుమార్ శర్మను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయిన భరత్ కుమార్ బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ యాత్రల పేరిట వసూలు చేస్తున్నాడని బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. భరత్ కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్ ముందు బాధితుల ఆందోళన చేపట్టారు.

## ఆ ఒప్పందాలు బయటపెట్టాలి..

సిద్దిపేట: లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న దొంగ ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. గజ్వేల్ పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మూడో మహాసభ ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... అదానీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తుంటే రేవంత్ రెడ్డి రూ.100 కోట్ల చెక్కు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. అమెరికాలోని దావోస్‌లో అదానీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసుకున్న ఒప్పందాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఒప్పందంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి రూ.1750 కోట్లను అదానీ ఇచ్చారని ఆరోపించారు. దేశ సంపదను అంతా ప్రధానమంత్రి నరేంద్రమోదీ అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని విమర్శలు చేశారు. దేశానికి వీళ్లిద్దరూ చీడపురుగులు అని తమ్మినేని వీరభద్రం సంచలన వ్యాఖ్యలు చేశారు.

**అదానీ స్కాంపై రేవంత్‌రెడ్డి ఏమన్నారంటే..** "ఒక సదుద్దేశంతో ప్రారంభించిన స్కిల్స్ యూనివర్సిటీ వివాదాస్పదం కావడం మాకు ఇష్టం లేదు. అందుకే అదానీ సంస్థ నుంచి రూ.100 కోట్లు స్వీకరించకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేయవద్దు" అంటూ పేర్కొంటూ లేఖ రాశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అదానీ విషయంలో పక్క దేశాలు, రాష్ట్రాల్లో జరుగుతున్న వివాదానికి, తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ వివాదాల్లోకి అనవసరంగా తమను, తమ ప్రభుత్వాన్ని లాగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు.

**సౌరవిద్యుత్ కొనుగోలులో ఆరోపణలు..** కాగా.. సెకీ నుంచి 7వేల మెగావాట్ల సౌరవిద్యుత్ కొనుగోలు కోసం డిస్కంలతో కలిపి ఏపీ ప్రభుత్వం 2021 డిసెంబర్ 1న ప్రధాన ఒప్పందం కుదుర్చుకుంది. అదే సమయంలో 4,667 మెగా వాట్ల అదానీ రెన్యువబుల్ ఎనర్జీ నుంచి 2,333 మెగావాట్ల అజూర్ పవర్ ఇండియా నుంచి కొనుగోలు చేసి ఏపీ ప్రభుత్వానికి సరఫరా చేసేలా సెకీ.. ఆ సంస్థలతో మరో ఒప్పందం చేసుకుంది.సెకీకి 2,333 మెగావాట్ల సౌర విద్యుత్ సరఫరా ప్రాజెక్టులో తాము కొనసాగలేమంటూ సీటీయుఐఎల్ 2023 జులై 6 నిర్వహించిన సమీక్ష సమావేశంలో అజూర్ పవర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తెలియజేసింది. సెకీతో తాము కుదుర్చుకున్న ఒప్పందం నుంచి వైదొలిగేందుకు అనుమతించాలని విన్నవిస్తూ సెకీకి వ్యతిరేకంగా ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ కూడా వేసింది.

## సీఎం రేవంత్ రెడ్డికి వేముల ప్రశాంత్ రెడ్డి సవాల్

ఆదివారం నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి బై డిఫాల్ట్ ముఖ్యమంత్రి అయ్యారని వ్యంగ్యంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రాఫ్ పడిపోయిందని చెప్పారు. రైతులను నిండుగా ముంచి రైతు సంబరాలు, రైతు పండుగ అంటున్నాడంటూ రేవంత్ రెడ్డిని వ్యవహార శైలిని ఈ సందర్భంగా ఎండగట్టారు. రాష్ట్రంలో 31 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉందని.. కానీ కేవలం 24 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1,79,000 మంది రైతులకు రుణమాఫీనే జరగలేదని తెలిపారు.

**కొనుగోలు కేంద్రాలు అందుకే ఏర్పాటు చేయలేదు..**
అయితే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ కంటే వెయ్యి కోట్ల రూపాయలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చేశామని వివరించారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రతి రైతుకు రేవంత్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం ఎకరానికి రూ.12,000 బోనస్ ఇవ్వాల్సి ఉందన్నారు.

**ముక్కు నేలకు రాస్తావా అంటూ సవాల్..**
ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌస్ ఉందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉంటే.. తాను రాజీనామా చేస్తానని.. లేకుంటే సీఎం రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి ఇంటికి పోతాడా? అని సవాల్ విసిరారు. తనతో వస్తే.. కేసీఆర్ ఫామ్ హౌస్‌ను చూపిస్తానని సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు.

## ఆ సినిమా నిర్మాత, దర్శకుడిని ఎందుకు సన్మానించలేదు

తన ట్విట్టర్లో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి పైశాచిక ఆనందం పొందారని, ఇప్పుడు కేసులకు భయపడి అడ్రస్ లేకుండా దాక్కున్నారని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు.రాంగోపాల్ వర్మకు దమ్ముంటే.. ధైర్యంగా నిలబడాలని.. అప్పుడు చేసింది కరెక్టు అని చెప్పాలని.. ఆనాడు రెచ్చిపోయి.. ఇప్పుడు దాక్కున్న వైసీపీ నేతలు కొడాలి నాని, వంశీ, అవినాష్‌ల గురించి సినిమా తీయాలని బుద్దా వెంకన్న డిమండ్ చేశారు. వర్మ సినిమాలకు సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఇప్పుడు కేసులు పెట్టడం ఏమిటని జగన్ అంటున్నారని.. జగన్‌కు సిగ్గు ఉందా.. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఈ సినిమాల గురించి మాట్లాడతారా.. అంటూ మండిపడ్డారు. భార్య, కూతుళ్లను వదిలేసిన వర్మను వెనుకేసుకొచ్చి మాట్లాడతారా.. జగన్ కూడా తల్లి, చెల్లిని బయటకు పంపేశారని తీవ్రస్థాయిలో బుద్దా వెంకన్న విమర్శించారు

# కేసీఆర్ అంటే ఒక చరిత్ర

## - తెలంగాణ రాష్ట్రం సాధించి అద్భుతంగా అభివృద్ధి చేసింది తొలి సిఎం కేసీఆర్
## - తెలంగాణ బిడ్డలు చూడాల్సిన కే.సీ.ఆర్ సినిమా
## - రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** కేసీఆర్ అంటే ఒక చరిత్ర, తెలంగాణ రాష్ట్రం సాధించి అద్భుతంగా అభివృద్ధి చేసింది తొలి సిఎం కేసీఆర్ తెలంగాణ బిడ్డలు చూడాల్సిన కే.సీ.ఆర్ సినిమా అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. అదివారం గోదావరిఖని రాజేష్ దియేటర్ లో (కేశవ చంద్ర రామావత్) కేసీఆర్ సినిమాను మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలతో విక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలకు సీఎం ఉంటే, తెలంగాణకు మాత్రం రాష్ట్రాన్ని తెచ్చిన సీఎం కేసీఆర్ అన్నారు. కేసీఆర్ లాంటి గొప్ప వ్యక్తి పేరుతో, స్ఫూర్తితో వస్తున్న ఈ సినిమా సూపర్ హిట్ కావాలన్నారు.కేసీఆర్ పేరుతో సినిమా తీయడం గొప్ప విషయం అన్నారు. పల్లెలనే కాదు, పట్టణాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దన్నారు. భౌతికంగా మాత్రమే కాదు, రాష్ట్రాన్ని సామాజికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చేసింది కేసీఆర్ అని, తెలంగాణను దేశానికి దిక్సూచిగా చేసింది కేసీఆర్ అన్నారు.



# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉచిత ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఓటర్ నమోదు కార్యక్రమం

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే గ్రాడ్యుయేషన్ ఎన్నికల సందర్భంగా అర్హులైన ఓటర్లకు ఉచితంగా ఓటు నమోదు కార్యక్రమం భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కమిటీలి ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ మాట్లాడుతూ త్వరలో తెలంగాణలో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ పట్టబద్రుల ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలనుకున్న అభ్యర్థులందరికీ కూడా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని దీనికి అర్హులైన గ్రాడ్యుయేట్ ఓటరు అభ్యర్థులందరూ కూడా నమోదు చేసుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ ఉమ్మడి జిల్లాలలో నవంబర్ 1 2021 కి వరకు డిగ్రీ, ప్రొఫెషనల్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు ఓటర్లుగా వాళ్ల పేరు నమోదు చేసుకోవాలని గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన అభ్యర్థులు కూడా ఈసారి మళ్లీ వారి ఓటు ను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది కాబట్టి వారు కూడా సంప్రదించవచ్చని ఈ ఓటు హక్కు నమోదు చేసినందుకుగాను ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని వారి సందర్భంగా తెలిపారు. ఓటు నమోదు చేసుకోవాలనుకున్న అభ్యర్థులు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంప్రదించవచ్చని తద్వారా అర్హులైన వారు ఓటు హక్కు నమోదు చేసుకొని విద్యారంగ సమస్యల పైన విద్యార్థి సమస్యల పైన నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి గళం ఎత్తే ఒక మంచి ఎమ్మెల్సీని ఎన్నుకోవాలని వారి సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదు చేసుకోవలసిన స్థలం: డివైఎఫ్ఐ కార్యాలయం (గోదావరిఖని ప్రధాన చౌరస్తా) గోదావరిఖని పెద్దపెల్లి జిల్లా ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ జిల్లాల నుండి ఆన్లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాల్సిన వాళ్ళు సంప్రదించవలసిన నెంబర్లు 6300067406, 7022395549, 8074098930 ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అట్ల శివకుమార్, గుండబోయిన శ్రీనివాస్ యాదవ్ కమిటీ సభ్యులు సూర్య పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ గురుకుల బాటను విజయవంతం చేయండి

## - బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్వి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు హాజరై మాట్లాడుతూ......బిఆర్ఎస్ ప్రభుత్వం 1001 కాలేజీలు పెట్టి విద్యార్థులకు మంచి విద్యను అందించే విధంగా కృషి చేసిందని, ప్రస్తుతం విద్యార్థులను నాశనం చేసే ప్రయత్నంలో పాఠశాలలు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పెట్టడంలో విఫలమైందని, గురుకులాలకు గ్రామీణ ప్రాంతం నుండి వస్తున్న పేద కుటుంబాల విద్యార్థులకు నాణ్యత లేని భోజనం పెట్టడం ద్వారా ఇద్దరు విద్యార్థులు చనిపోగా 48 మంది విద్యార్థులు భోజనం వికటించి ఆసుపత్రిపాలయ్యారని మండిపడ్డారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై శ్రద్ధ వహించకపోవడంతో సంవత్సరం పాటు వేచిచూసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో గురుకుల, ఆదర్శ, కస్తూర్బా, ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థ, తరగతి గదులు, వంటశాలలు, మూత్రశాలలు లాంటి 30 అంశాలపై అన్ని నియోజకవర్గాల్లోని పాఠశాలలో నవంబర్30వ తేది నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు బిఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.విద్యార్థి విభాగం నాయకులు తొమ్మిది రోజులు పాఠశాలలన్నీ సందర్శించి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని, విద్యార్థులు తమ సమస్యలను తెలియజేయడం కోసం బిఆర్ఎస్ హెల్ప్ లైన్ నెంబర్ ప్రతిని ప్రతి పాఠశాలకు గోడకు అతికిస్తారని తెలిపారు. ఇందుకోసం నివేదికను తయారు చేశామని ఈ నివేదిక ప్రభుత్వానికి కూడా ఉపయోగపడుతుందని సూచించారు. విద్యార్థులకు ఉన్న సమస్యలను తెలియజేస్తే తప్పకుండా సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతకాని ప్రభుత్వం ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకులను జైల్లో పెడుతుందని,అధికార పార్టీ చేసే మోసాలు, దొంగ హామీలను ఎండగట్టేందుకు బిఆర్ఎస్ చేపట్టిన గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కరీంనగర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మానకొండూర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గంలో ఒడితెల సతీష్ కుమార్ పాల్గొంటారని, కాబట్టి అన్ని నియోజకవర్గాల్లోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నడుంబిగించి విద్యార్థులను కాపాడేందుకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్వి నాయకులు జిల్లా గురుకులాల పర్యటన ఇన్చార్జి హరిబాబు, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్వి సీనియర్ నాయకులు చొప్పదండి ఇంచార్జ్ బాంధారపు అజయ్ కుమార్ గౌడ్, హుజురాబాద్ నాయకులు అనురాగ్, నరేష్, మానకొండూర్ నాయకులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకి నందిని విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**కరీంనగర్ టౌన్, డిసెంబర్1(ది క్రైమ్ న్యూస్):** వాల్మీకి నందిని విద్యాలయం 2011-2012 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పుష్పవల్లి ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమనికి యాదగిరి శేఖర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసారు సుమారు 150మంది పూర్వ విద్యార్థులు హాజరై అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

# మాల సింహాగర్జనకు తరలిన మాలలు



**లక్షెట్టిపేట, డిసెంబర్ 01( ది క్రైమ్ న్యూస్ ):** సబ్బండా వర్గాల ఐక్యత కోసమే మాలల సింహగర్జన సభ అని మండల జేఏసీ కన్వీనర్ తోగరు కాంతయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల నుండి మాలలు హలో మాల చలో హైదరాబాద్ సభకు వందలాదిగా బయలుదేరారు. ఈ సందర్భంగా మండల జేఏసీ కన్వీనర్ తోగరు కాంతయ్య మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండడం కోసమే సభకు తరలి వెళు న్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విభజించి పాలించే విధానాన్ని తీసుకొస్తుందన్నారు. వర్గీకరణ వద్దని, కలిసి ఉంటే ముద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి బైరం లింగన్న,గంధం లింగన్న,తొగరు రాజు, తొగరు ప్రసాద్, నరేష్,నంది తిరుపతి, బైరం విజయ్,తోగరు గంగారాం, ప్రసాద్, జయకర్,కండె మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఇదారె అదబె ఇస్లామీ ముషాయిరా, కవి సమ్మేళనం విజయవంతం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇదారె అదబె ఇస్లామీ, పెద్దపల్లి ఆధ్వర్యంలో ఎం.బి. గార్డెన్ ఫంక్షన్ హాల్, శనివారం రాత్రి నిర్వహించిన ముషాయిరా( కవి సమ్మేళనం) విజయవంతంగా ముగిసిందని,ఈ కార్యక్రమంలో అనస్ నబీల్, ఫరీద్ మూనీస్, అన్వర్ షాక్, మరియు లయఖ్ వార్సి వంటి ప్రముఖ కవులు పాల్గొని, తమ హృదయాన్ని హత్తుకునే కవితలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని, పెద్దపెల్లి అధ్యక్షులు మతినుద్దీన్ తెలిపారు. సమాజ హితమైన భావోద్వేగ భరితమైన కవితలు ప్రేక్షకుల హృదయాలను అలరించి, ఓ మధురమైన సాహిత్యనికి,ఉర్దూ సంస్కృతికి ఒక గొప్ప వేడుకగా నిలిచిందని, కళాత్మక ప్రదర్శనకు మరియు సాంస్కృతిక ఐక్యతకు పెద్దపల్లి వేదిక అయ్యిందని,ఈ సందర్భంగా, ఇదారె అదబె ఇస్లామీ, పరిపూర్ణం చేసిన ప్రతిభావంతులైన కవులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆసక్తితో పాల్గొన్న ప్రేక్షకులకు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శ్రమించిన కమిటీ సభ్యుల కృషికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమతపెద్దలతోపాటు పెద్దపెల్లి మైనార్టీసోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సభ స్థలాన్ని పరిశీలించిన

## - రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్), డిసెంబర్ 01:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా తేదీ 04-12-2024 బుధవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, పెద్దపల్లి జిల్లాకు వస్తున్న సందర్భంగా సభ స్టేజ్ ను,సభ స్థలాన్ని, సభస్థల ప్రాంగణాన్ని, ఏర్పాట్ల ను తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ,మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,మాజీ మంత్రి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్, వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ , పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరామరావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పరిశీలించారు.మంత్రులు మాట్లాడుతూ 04-12-2024 బుధవారం రోజున జరిగే సభకు రైతులు స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చారు.

## చందమామతో బి.ఎన్.రెడ్డికి
# విడదీయరాని అనుబంధం



బి.నాగిరెడ్డి... తెలుగు చిత్ర పరిశ్రమ నుండి విడదీయ జాలని బంధం, అనుబంధం కలిగిన ప్రతిభాశాలి. ఆయన ఆంధ్ర జ్యోతి పత్రిక ప్రచురణ కర్తగా తెలియకున్నా, "చందమామ" పేరు తీయగానే గుర్తొచ్చే పేరు చక్రపాణి తో పాటు రెడ్డి పేరే. బొమ్మిరెడ్డి నాగిరెడ్డి (డిసెంబర్ 2, 1912 – ఫిబ్రవరి 25, 2004) తెలుగు సినీ నిర్మాత, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత. బి.ఎన్.రెడ్డిగా సుపరిచితు లైన బొమ్మిరెడ్డి నాగిరెడ్డి డిసెంబర్ 2, 1912న కడప జిల్లా, కొండాపురం మండలంలోని పొట్టిపాడు గ్రామం లో అమ్మమ్మ ఇంట, రైతు కుటుం బంలో జన్మించాడు. ఈయన స్వ స్థలం, సింహాద్రిపురం మండలం లోని వై.కొత్తపల్లిలో ఒక ఉపాధ్యాయుడి వద్ద చదువుకున్న నాగిరెడ్డి పది, పన్నెండేళ్ళు వచ్చే నాటికే పురాణేతిహాసాలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకో గలిగాడు. అవన్నీ ఆయన ఆలోచనా విధానాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయి.యువకుడుగా ఆయన స్వాతంత్ర్యో ద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. ఖాదీ ఉద్యమంలో పాల్గొన్నాడు. ప్రింటింగ్ ప్రెస్ ను ప్రారంభించాడు. క్రమంగా ప్రచురణ రంగ ప్రవేశానికి అదే దోహదం చేసింది. ఆంధ్రజ్యోతి అనే సామాజిక–రాజకీయ పత్రికను ప్రారంభించాడు.అప్పుడే చక్రపాణి సాహచర్యం లభించింది. ఇద్దరూ కలిసి పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక పత్రికను తీసుకు రావాలను కున్నారు. దేశం స్వాతంత్ర్యం పొందడానికి ఒక నెల ముందుగా "చందమామ" ఆవి ర్భావం జరిగి దినదిన ప్రవర్ధమానం కాసాగింది. ఆ తర్వాత ఆయన సినిమా నిర్మాణ రంగ ప్రవేశం చేశాడు.

1974లో ఆయన దృష్టి వైద్యరంగం మీదికి మళ్ళింది. మద్రాసులో రెండు ఆసుపత్రులను నెల కొల్పాడు. కఠినశ్రమ, నిరాడం బరత, వినయం, నిర్దిష్ట పథకాలు రూపొందించడం, ఆయన సహజ గుణాలు. ఆయన పలికే ప్రతి మాటలోనూ, చేసే ప్రతి పనిలోనూ భారతీయ తాత్విక దృష్టి, ముఖ్యం గా భగవద్గీత ప్రబోధించే కర్మసిద్ధాంత ప్రభావం స్పష్టంగా కనిపించేది.మొదట్నుంచి నాగిరెడ్డికి పబ్లిసిటీ విభాగం పట్ల ఆసక్తి ఉండేది. ఆయన అన్న బి.ఎన్.రెడ్డి స్థాపించిన వాహినీ సంస్థలో భాగస్వామిగా చేరాడు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో (1941లో) వాళ్ళ సరుకు తీసుకువెళ్తున్న ఓడ బాంబు దాడిలో ధ్వంసం కావడంతో పెద్ద మొత్తంలో నష్టం వచ్చింది. ఆ పరిస్థితుల్లో వ్యాపారం కొనసాగించ లేక తన స్వగ్రామమైన ఓరంపాడు చేరాడు. ఆ తర్వాత వాహినీ వారి భక్తపోతనకు దర్శకత్వం వహించిన కె.వి.రెడ్డి నాగిరెడ్డిని మద్రాసుకు పిలిపించి ఆ చిత్రం తాలూకు పబ్లిసిటీ వ్యవహారాలు అప్ప జెప్పాడు. సరిగ్గా అదే సమయంలో జెమినీ వారి బాలనాగమ్మ విడుదలైంది. జెమినీ వారు తమ చిత్రాలకు పెద్ద ఎత్తున ప్రచారం చేయిస్తారు. దానికి దీటుగా ఉండడానికి నాగిరెడ్డి మద్రాసులో హనుమంతుడి భారీ కటౌట్లు పెట్టించి వినూత్న రీతిలో ప్రచారం చేయించాడు. ఆ పబ్లిసిటీ చిత్ర విజయానికి బాగా తోడ్పడింది. దాంతో కె.వి.రెడ్డి ఆయనకు 500 రూపాయలు బహుమతిగా ఇచ్చాడు. ఆ మొత్తంతో నాగిరెడ్డి ఒక ఆస్టిన్ కారు కొన్నాడు.

తర్వాత 1950లో నిర్మాతగా మారి చక్రపాణితో కలిసి విజయా ప్రొడక్షన్స్ స్థాపించాడు. ఉన్నతమైన ప్రమాణాలతో పండితపామర జనరంజకంగా సినిమాలు తీసిన విజయా సంస్థ తెలుగు సినిమా చరిత్రలో ఒక సువర్ణాధ్యాయాన్ని సృష్టించింది. 1950లో వచ్చిన షావుకారుతో మొదలైన ప్రస్థానం 1962లో వచ్చిన గుండమ్మ కథ వరకు ఉచ్ఛస్థితిలో కొనసాగింది. అర్జునుడి పతాకంపై జెండాపై కపిరాజు (హనుమంతుడు) బొమ్మ ఉంటుంది. అర్జునుడి ఆ పతాకమే విజయా వారి లోగోలోనూ ఉంటుంది. లోగోలో "క్రియా సిద్ధి స్సత్వే భవతి" అనే ఆర్యోక్తి ఉంటుంది.

విజయా ప్రొడక్షన్స్ వారి మొదటి సినిమా ఎల్వీ ప్రసాద్ దర్శకత్వం వహించిన "షావుకారు" (1950). ఇది తెలుగులో మొట్ట మొదటి అభ్యుదయ చిత్రంగా, తెలుగు సినిమాకు పునాదిరాయిగా కీర్తి అందుకొంది. ఈ సినిమా అనుకు న్నంతగా విజయవంతం కాక పోవడంతో తర్వాతి ప్రయత్నంగా కె.వి.రెడ్డి దర్శకత్వంలో పాతాళ భైరవి తీశారు.

1951లో వచ్చిన "పాతాళభైరవి", సినిమాను జనం విరగబడి చూశారు. అంతకు ముందు ఎవరూ కనీ వినీ ఎరుగని ఘన విజయం సాధించింది. దాంతో ఈ సినిమాను తర్వాత హిందీ, తమిళ భాషల్లో కూడా తీశారు. ఈ సినిమా లోని పాత్రలు తోట రాముడు, నేపాళ మాంత్రికుడు, అంజిగాడు, సదాజపుడు, ఆ పాత్రల కోసం పింగళి నాగేంద్రరావు రాసిన సంభాషణలతో సజీవంగా ప్రజల మనసుల్లో స్థిరనివాసం ఏర్పరచు కొన్నారు. ఈ సినిమాతో ఎస్వీ రంగారావు లోని గొప్ప నటుడు బయట కొచ్చాడు. ప్రేక్షకాదరణలో ఈ సినిమాను అధిగమించ గలిగింది. మాయాబజార్ ఒక్కటే. విజయా వారి మూడవ సినిమా పెళ్ళిచేసిచూడు. ఇది భారీగా లాభాల నార్జించింది. దీంట్లో ఎన్.టి.రామారావు, జి.వరలక్ష్మి, సావిత్రి నటించారు.

తర్వాత తమ సంస్థలో దర్శకత్వ శాఖలో సహాయ దర్శకుడుగా పనిచేస్తున్న కమలాకర కామేశ్వర రావు దర్శకత్వంలో 1954లో చంద్రహారం తీశారు. ఇది గొప్ప చిత్రంగా విమర్శకుల ప్రశంసలు పొందింది. కానీ ప్రేక్షకుల ఆదరణకు నోచు కోలేదు.

ఆ తర్వాత వారు తీసిన సినిమాలే నేటికీ తెలుగులో వినోదాత్మక సాంఘిక చిత్రాల్లో మేటిగా కీర్తించబడే మిస్సమ్మ, దాని తర్వాత మాయా బజార్. నిస్సందేహంగా ఇది ప్రపంచస్థాయి చిత్రాలు. వీటి తర్వాత వచ్చిన రెండు విజయవంత మైన విజయా వారి సినిమాలు అప్పుచేసి పప్పుకూడు, గుండమ్మ కథ. గుండమ్మ కథతో ఒక శకం ముగిసినట్లైంది.

సి.ఐ.డి, జగదేకవీరుని కథ, సత్య హరిశ్చంద్ర, ఉమా చండీ గౌరీ శంకరుల కథ, గంగ–మంగ, శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్ మొదలై నవి తీశారు. ఇక సినిమాలు తీయడం మానుకున్న నాగిరెడ్డి ఆ తర్వాత చాలా కాలానికి 1990లలో విజయా బ్యానర్ మీదే "విజయ" అనే సినిమా తీశాడు. దీంట్లో రజనీకాంత్ నటించాడు.విజయాసంస్థ ఏర్పడిన నాటి నుంచి 'ఉమా చండీ గౌరీ శంకరుల కథ' వరకు వారి ప్రతి సినిమాలోనూ హీరో రామారావే. ఆస్థాన నటు లుగా ఉన్నవాళ్ళు ఎస్వీ. రంగారావు, సూర్యకాంతం, రేలంగి, రమణారెడ్డి తదితరులు. ఆ కాలంలో నటులు ఇతర సంస్థలు తీసే సినిమాల్లో హీరో వేషం వేయడం కంటే విజయావారి సినిమాల్లో ఎక్స్‌ట్రా వేషం వేయడమే మిన్నగా భావించేవారు. అక్కినేని నాగేశ్వరరావుకు విజయా వారి సినిమాల్లో నటించే అవకాశం మొదట మిస్సమ్మ సినిమాతో వచ్చింది. మాయాబజార్ తర్వాత ఆయనకు గుండమ్మకథలో సహనాయకుడి పాత్ర వేసే అవకాశం వచ్చింది. అది ఆయనకు నూరవ సినిమా కూడా. అది గొప్ప అదృష్టంగా భావించిన ఆయన ఆ సినిమాకు పారితోషికం తీసుకో లేదు. కానీ నాగిరెడ్డి ఆయనకు ఇవ్వవలసిన మొత్తాన్ని ఒక విద్యాసంస్థకు విరాళంగా ఇచ్చారు.ఎల్వీ ప్రసాద్ (షావుకారు, పెళ్ళిచేసి చూడు, మిస్సమ్మ) బీ కె.వి.రెడ్డి (పాతాళ భైరవి, మాయా బజార్, జగదేకవీరుని కథబీ కమలాకర కామేశ్వర రావు (చంద్రహారం), దర్శకులుగా ఉన్నారు.విజయా సంస్థ తమిళంలో పాతాళ భైరవి, కళ్యాణం పన్ని పార్ (పెళ్ళి చేసి చూడు), చంద్రహారం, మిస్సియమ్మ (మిస్సమ్మ), మాయా బజార్, గుండమ్మ కథ, ఎంగవీట్టు పిళ్ళై (సురేష్ ప్రొడక్షన్స్ వారి తొలి సినిమా, రాముడు – భీముడు) బీ హిందీలో పాతాళభైరవి, మిస్ మేరీ (మిస్సమ్మ), రాం ఔర్ శ్యాం (రాముడు – భీముడు), జూలీబీ కన్నడ, సింహళీ భాషల్లో కూడా కొన్ని సిన్మాలు తీశారు. నాగిరెడ్డి తమిళంలో గుండమ్మ

ఆయన నేషనల్ ఫిల్మ్ డెవలప్ మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపకునిగా,

ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా రెండు సార్లు, సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షు డిగా నాలుగు సార్లు, 1980 – 83 మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడిగా పని చేశారు.

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు (1987లో), రఘుపతి వెంకయ్య అవార్డు,తమిళనాడు ప్రభుత్వంచే కలైమామణి అవార్డు (1972లో) అందుకున్నారు. శ్రీవేంకటేశ్వర, శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు పొందారు.

## "నా ఆరాటం " కవిత



వెన్నెలకేమి తెలుసు
నీ కన్నుల చల్లదనం !
మల్లెలకేమి తెలుసు
నీ నవ్వుల సొగసుదనం !
సరిగమలకేమీ తెలుసు
నీ మాటల మధురిమలు !

నా మనసులోని ప్రతీమాట
నీతో చెప్పాలని
నా మదిలోని ఊసులు
నీతో పంచుకోవాలని

ప్రతీ క్షణం నీ మాటలే వినాలని
నిరంతరం నీ నవ్వే చూడాలని
జీవితమంతా నువ్వే ఎదురుగా ఉండాలని
నా ఆరాటం

జనక మోహన రావు దుంగ
8247045230

# కాలుష్య కోరల్లో భూగోళం - ప్రమాదంలో ప్రజారోగ్యం

## 'జాతీయ కాలుష్య నియంత్రణ దినం" సందర్భంగా..

2 డిసెంబర్ 1984 రాత్రి భోపాల్ నగర సమీప యూనియన్ కార్బైడ్ లిమిటెడ్ పెస్టిసైడ్ పరిశ్రమలో విడుదలైన మీథైల్ ఐసోసయనేట్ (ఎంఐసి) వాయువును పీల్చిన 8,000 మంది మరణించగా, 5 లక్షల మంది ఆ విషవాయువు పీల్చి తీవ్ర అనారోగ్యాల పాలు కావడంతో పాటు నేటికి ఆ ప్రాంత ప్రజలు దీర్ఘకాలిక అనారోగ్యాలతో సతమతం అవుతున్నారు. ఇలాంటి భయంకర దుర్ఘటనను గుర్తు చేసుకుంటూ, అవగాహన పెంచుతూ, సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తూ, ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పిస్తూ, గాయపడిన ప్రజలకు చేయూత నివ్వడానికి ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున "జాతీయ కాలుష్య నియంత్రణ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

ప్రపంచాన్ని కమ్మేసినా కాలుష్య భూతం:

ప్రపంచాన్ని కలుషిత గాలి చుట్టేసింది. విశ్వ మానవాళి ఊపిరితిత్తులు మసిబారుతున్నాయి. ప్రపంచమే ఊపిరి బిగబట్టి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో గాలి విషతుల్యం అవుతున్నది. ఏ దేశం చూసినా ఏ మున్నది గర్వ కారణం, సమస్త దేశాలు గాలి కాలుష్య నరక కూపం. నగరవాసుల జీవితం గాల్లో దీపమైంది. బయట పని చేస్తేనే రెండు పూటల ముద్ద దొరుకుతుందని, బయటకు వెళితే మరణం దరిచేరే ప్రమాదపు అంచున బతుకుతున్నామని నగరవాసులు వాపోతున్నారు. గాలి కాలుష్య కూపంలో జీవిస్తున్న నగరవాసులకు అనారోగ్యాలు, అకాల మరణాలు సర్వసాధారణం అయ్యాయి. పిఎమ్2.5 కాలుష్యానికి గురైన పట్టణవాసులకు గుండె జబ్బులు, అస్తమా, క్యాన్సర్, స్ట్రోక్, ఊపిరితిత్తుల సమస్యలతో పాటు పిల్లల్లో మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి.

ప్రపంచ అత్యంత కాలుషిత దేశాలు:

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశంగా బంగ్లాదేశ్ (సగటు పిఎమ్2.5 గాఢత 79.9 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) నిలుస్తున్నది. తరువాత స్థానాల్లో పాకిస్తాన్(సగటు పిఎం2.5 విలువ 73.7), ఇండియా(54.4), తజకిస్థాన్(49.0), బుర్కినా ఫాసో(46.6), ఇకాక్(43.8), యూఏఈ (43.0), నేపాల్(42.4) లాంటి దేశాలు కాలుషిత ప్రాంతాలుగా పేరు తెచ్చుకుంటున్నాయి. అత్యంత కలుషిత ప్రాంతాలుగా పేరొందిన దేశాలు సత్వరమే కాలుష్య కట్టడి చర్యలు తీసుకోవాలని, లేని యెడల ప్రజల జీవితకాలం తగ్గుతుందని, ప్రజారోగ్యం మంటగలుస్తుణదవి నిపుణులు సూచిస్తున్నారు.

ప్రపంచ అత్యంత కాలుషిత నగరాలు:

29 నవంబర్ 2024 వివాహ ప్రకారం అత్యంత కాలుషిత నగరాల జాబితాలో లాహోర్(పాకిస్థాన్), ఢిల్లీ(భారత్), ఢాకా(బంగ్లాదేశ్), హనోయ్(వియత్నామ్), కోల్‌కతా(భారత్), కాట్మండూ(నేపాల్), దుబాయ్(యూఏఈ), జకార్తా(ఇండోనేషియా), సరజెవో(బోస్నియా), కరాచీ(పాకిస్థాన్) పట్టణాలు చోటు దక్కించుకున్నాయి.

ప్రపంచ అత్యల్ప కలుషిత పట్టణాలు:

ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ వివరాల ప్రకారం నవంబర్ 21, 2024న ప్రపంచంతో అత్యంత కాలుషిత నగరాల జాబితాలో బ్రసెల్(బ్రెజిల్), రోమ్(ఇటలీ), స్కోప్జే(నార్థ్ మెసిడోనియా), వాంకోవర్(కెనడా), లైయాన్(ఫ్రాన్స్), కీవ్(ఉక్రెయిన్), మిన్నిపోలీస్(యూఎస్ఏ), సిడ్నీ(ఆస్ట్రేలియా), చికాగో(యూఎస్ఏ), టొరొంటో(కెనడా)లు చోటు దక్కించుకున్నాయి.

అత్యంత కాలుషిత భారత నగరాలు:

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం నవంబర్ తివరి వారంలో అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని న్యూఢిల్లీ కీర్తి గడిస్తున్నది. దాని తర్వాత స్థానాల్లో హాజీపూర్, చర్కీ ధద్రీ, హిస్సార్, సింగ్రౌలీ, భివానీ, రోహతక్ పట్టణాలులు నిలిచాయి. ఢిల్లీలో ప్రతి ఏట దాదాపు 12 శాతం మరణాలకు కారణం గాలి కాలుష్యాన్ని తేలింది.

భారత్‌లో అత్యల్ప కాలుషిత నగరాలు:

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం 26 నవంబర్ 2024న అత్యంత శుద్ధ గాలిని అందించే నగరాల జాబితాలో మదికెరీ(కర్నాటక), ఐజ్వాల్(మిజోరామ్), విజయపురి (కర్నాటక), కన్నూర్(కేరళ), షిల్లాంగ్(మేఘాలయా), చమరజనగర్(కర్నాటక), బాల్కోట్(కర్నాటక), కలబురగీ(కర్నాటక), నాగావ్(అస్సాం), కోలార్(కర్నాటక) నగరాలు తొలి 10 స్థానాలు దక్కించుకున్నాయి.

అత్యంత కలుషిత తెలంగాణ/ఏపీ పట్టణాలు:

తెలంగాణలోని అత్యంత కలుషిత నగరాల జాబితాలో హైదరాబాదు, సంగారెడ్డి, గడ్డి అన్నారం, కుతుబుల్లాపూర్, ఉప్పల్ కలన్, శేరిలింగంపల్లి చోటు దక్కించుకున్నాయి.

ఏపీలో అత్యంత కలుషిత నగరాల జాబితాలో విశాఖపట్నం, అక్కరంపల్లి,



యనమలకుదురు, తిరుపతి, విజయవాడ, చిత్తూరు చోటు దక్కించుకున్నాయి.

తెలంగాణలో అత్యల్ప కలుషిత నగరాల్లో సిద్ధిపేట, గుండ్లపోచమ్‌పల్లి, నిజామాబాదులు ప్రముఖంగా గుర్తించబడినవి. అత్యల్ప కలుషిత ఏపి నగరాల జాబితాలో అనంతపూర్, విజయవాడ, అమరావతి, వెములూరు, యనెలకుదురు, అక్కెనపల్లి, తిరుపతి, చిత్తూరు, చిన్నచౌక్, విశాఖపట్నం జాబితాలో ఉన్నాయి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

%Dr. B. Madhusudhan Reddy
Director (Admin)
Sree Chaitanya Educational Institutions
L.M.D. Colony, Thimmapur, Karimnagar.
Cell no.:9949700037

# పరమ పుణ్య ప్రదం...
# పోలి పాడ్యమి నాటి దీపారాధనం



స్త్రీలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే నోముల్లో మార్గశిర శుక్ల పాడ్యమి నాడు ఆచరించే పోలి స్వర్గం నోము ఒకటి.

ప్రాచీన కాలం నుండి ఆచర ణలో ఉన్న ఈ నోమును, నేటి తరం స్త్రీలను కూడా ఆచరింప చేస్తోంది.

కార్తీకమాసం నెలరోజుల పాటూ భక్తి ప్రపత్తులతో ఆరాధనా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన మహిళలు, అమా వాస్య మర్నాడు, మార్గశిర మాసం తొలి దినం పాడ్యమి నాడు దీపాలు వెలిగిస్తారు..ఆ రోజుతో కార్తీకమాసం పూజలు వ్రతాలు నోములు పూర్తైనట్టు. ఆ రోజునే పోలి పాడ్యమి లేదా పోలి స్వర్గం అంటారు.

ఎన్ని ఆటంకాలు కల్పించినా నిర్మలమైన భక్తితో శ్రీమహా విష్ణువును ప్రార్థించి "పోలి" వైకుంఠానికి చేరుకున్న రోజును పోలి స్వర్గంగా పండగ నిర్వహి స్తున్నారు.

కార్తీక మాసంలోని దీపం ప్రాధాన్యతనే కాదు, ఆ ఆచారాన్ని నిష్కల్మషంగా పాటించాల్సిన అవసరాన్నీ సూచించే గాథ. ఒకానొకప్పుడు ఒక ఊరిలో ఒక ఉమ్మడి కుటుంబంలో ఐదుగురు కోడళ్లు ఉండేవారట. వారందరిలోకి చిన్నకోడలైన "పోలి"కి చిన్నప్పటి నుంచే పూజలన్నా, వ్రతాలన్నా అమిత ఆసక్తి. అదే ఆమె అత్తగారికి కంటగింపుగా ఉండేది. తనంతటి భక్తురాలు వేరొకరు లేరని, ఆచారాలని పాటించే హక్కు ఆమెకే ఉందన్నది అత్త అహంభావం. అందుకే కార్తీకమాసం రాగానే చిన్నకోడలిని కాదని మిగతా కోడళ్లను తీసుకుని నదికి బయల్దేరేది.



కోడళ్లతో కలిసి నదీస్నానం చేసి దీపాలను వెలిగించుకుని వచ్చేది. ఈలోగా కోడలు ఎక్కడ దీపం పెడుతుందోనని దీపం పెట్టేందుకు కావల్సిన సామాగ్రి ఏదీ అందుబాటులో ఇంట్లో లేకుండా జాగ్రత్తపడేది అత్త.


అయితే పెరట్లో ఉన్న పత్తి చెట్టు నుంచి పత్తిని తీసుకుని దానితో వత్తిని చేసి, కవ్వానికి ఉన్న వెన్నని రాసి పోలి దీపాన్ని వెలిగించేంది. ఇలా కార్తీకమాస మంతా నిర్విఘ్నంగా దీపాలను వెలిగించింది పోలి. చివరికి అమావాస్య రోజు నదీస్నానం చేసి, కార్తీక దీపాలను వదిలేందుకు అత్త వెళుతూ వెళుతూ పోలి ఆ రోజు కూడా దీపాలను పెట్టే తీరిక లేకుండా ఇంటిపనులన్నీ అప్పగించి మరీ వెళ్లింది. కానీ పోలి రోజు లాగే కార్తీక దీపాన్ని వెలిగించుకుంది. ఎన్ని అవాంతరాలు వచ్చినా, ఎంత కష్ట సాధ్యమయినా కూడా ధర్మాచరణ చేసిన పోలిని చూసి దేవతలు దీవించగా, ఆమెను ప్రాణంతో స్వర్గానికి తీసుకెళ్లేందుకు పుష్పకవిమానంతో వచ్చారు దేవదూతలు.

అప్పుడే ఇంటికి చేరుకుం టున్న అత్త, కోడళ్లూ... ఆ విమానాన్ని చూసి, అది తమ కోసమే వచ్చిందని మురిసి పోయారు. కానీ అందులో పోలి ఉండేసరికి నిర్ఘాంత పోవడం వారి వంతయింది. పోలి తో పాటూ తాము కూడా స్వర్గానికి వెళ్లాలనే ఆత్రంతో పోలి కాళ్లు పట్టుకుని వేలాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.

అందుకే అమావాస్య మర్నాడు పాడ్యమి రోజు పోలిని తల్చుకుంటూ ఆమెలా స్వర్గ ద్వార ప్రవేశం కలగాలని కోరుకుంటూ...తెల్లవారు ఝామునే నదిలో స్నానమా చరించి దొప్పలలో దీపములు వెలిగించి వదిలి పెట్టిన ఎడల కార్తీక మాసం అంతా నదీ స్నానమా చరించిన, దీపములు వెలిగించినంత ఫలితం వస్తుందని భక్తుల నమ్మకం. కార్తికమాసంలో ఏ రోజు దీపాన్ని వెలిగించలేక పోయినా, ఈ రోజున 30 వత్తులను వెలిగించి నీటిలో వదిలితే%ా%. మాసమంతా దీపారాధన చేసిన పుణ్యం వస్తుందని కూడా విశ్వాసం.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## డిజిటల్ యుగంలోనూ బానిసత్వ దురాచారాలు !



బానిసత్వం రూపు మారేచుకుంటున్నది. నాటి వెట్టిచాకిరి లాంటి బానిసత్వ రూపాలు నేడు మారి పోయి నూతన రూపును సంతరించుకుంటున్నాయి. బలవంతపు వివాహాలు, మానవ అక్రమ రవాణా, బలవంతపు శ్రమ దోపిడి, బాల కార్మిక దురాచారం, లైంగిక వేధింపులు లేదా దోపిడి, యుద్ధ సమయాల్లో బాలల్ని వాడుకోవడం లాంటి సమకాలీన బానిసత్వ రూపాలు నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతుండడం విచారకరం, ఆక్షేపణీయం. ఇలాంటి ఆధునిక బానిసత్వ సంకెళ్లలో 50 మిలియన్ల ప్రపంచ అభాగ్యులు మగ్గడం సోచనీయం. వీరిలో 28 మిలియన్ల ప్రజల బలవంతపు శ్రమ దోపిడి, 22 మిలియన్ల బలవంతపు వివాహాలు ఉన్నాయి. ప్రతి 8 మందిలో ఒక్కరు బలవంతపు శ్రమ దోపిడీకి, సగం మంది పిల్లలు బలవంతపు లైంగిక సంబంధాలను కలిగి ఉంటున్నారు. బలవంతపు శ్రమ దోపిడీ 86 శాతం ప్రైవేట్ రంగాల్లోనే జరుగుతున్నది. బలవంతపు శ్రమ దోపిడీకి గురి అవుతున్న ప్రతి ఐదుగురు మహిళలు/బాలికల్లో నలుగురు బలవంతపు లైంగిక దోపిడీకి లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 150 మిలియన్ల బాల కార్మికులు ఉన్నారంటే నమ్మశక్యంగా లేదు. పేదరికం, వివక్ష, సంక్షోభాలు లేదా యుద్ధాల వంటి కారణాలతో అభాగ్యుల నిస్సహాయ స్థితులను ఆసరాగా చేసుకోని చెప్పు కింద పురుగు వలె బానిసత్వ కోరల్లో బంధించి వారి బతుకులను నలిపి వేయడం నేడు సాధారణ కావడం సిగ్గు చేటు. ఈ విష వలయంలో మహిళలు, పిల్లలు కూడా చిక్కి శల్యం కావడం కడు విచారకరం.

సమకాలీన బానిసత్వ రూపాల నిర్మూలన:

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, ఐఎల్ఓ) వివరాల ప్రకారం ఆధునిక బానిసత్వ దురాచారాలు ప్రపంచ దేశాలన్నింటిలో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మధ్య ఆదాయ, అధిక ఆదాయ దేశాల్లో ఇవి ఎక్కువగా కనిపించడం బాధాకరం. ఆధునిక బానిసత్వ రూపాలను రూపుమాపడానికి, అవగాహన పెంచడానికి, బానిసత్వ సంకెళ్లను తొలగించడానికి ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున ఐరాస–ఐఎల్ఓ నేతృత్వంలో "అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. 02 డిసెంబర్ 1949న ఐరాసలో నిర్వహించిన వేశ్య వృత్తితో పాటు ఇతర అక్రమాల నిర్మూలన సమావేశానికి గుర్తుగా ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున 'అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం'గా పాటిస్తున్నారు. అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం–2024 థీమ్‌గా "సమకాలీన బానిసత్వ రూపాల నిర్మూలన" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది.

పరిశ్రమలు, గృహ సేవలు, వ్యవసాయ, సేవారంగాల్లో ఆధునిక బానిసత్వమైన బలవంతపు శ్రమ దోపిడ పెచ్చరిల్లిపోతున్నట్లు తెలుస్తున్నది. కొంత వరకు బలవంతంగా బిక్షాటన, అక్రమాలు చేయించడం కూడా జరుగుతున్న విషయం మరిచి పోరాదు. పిల్లలను, మహిళలను సహితం బానిసత్వ మురికి కూపాల్లోకి నెట్టడం అమానవీయం, ఆక్షేపణీయం. డిజిటల్ యుగంలో కూడా ఇలాంటి బానిసత్వ రూపాలు కనిపించడం నేటి మానవ సమాజానికి సిగ్గు చేటు. ఇప్పటికైనా బానిసత్వ దురాచారాలకు దూరంగా సుస్థిరాభివృదికి దగ్గరగా జరుగుతూ, 2030 నాటికి బానిసత్వమే కనిపించని ప్రపంచాన్ని చూద్దాం, ఆ దిశగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

%Dr. B. Madhusudhan Reddy
Director (Admin)
Sree Chaitanya Educational Institutions
L.M.D. Colony, Thimmapur, Karimnagar.
Cell no.:9949700037

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలి

## • జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి




**కూకట్ పల్లి డిసెంబర్ 01 (ది క్రైమ్ న్యూస్):** ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ కనబరచాలని రంగారెడ్డి జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్‌లో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవన తరుణంలో ఎవరికి వారు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు రోగాల నిర్ధారణకు పరీక్షలు చేయించుకోవాలని తద్వారా రోగాల నివారణకు చర్యలు గైకొన వచ్చన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించిన తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు రాజేష్ గౌడ్ ను అభినందించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ దోమలగూడ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి సహకారం అందించారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ మణిశంకర్ (క్రిటికల్ కేర్ కన్సల్టెంట్), డాక్టర్ సౌరబ్ చిల్లూరు (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాజారెడ్డి (ఇంటర్నల్ మెడిసిన్), డాక్టర్ జాహ్నవి(డైటీషన్), డాక్టర్ శ్రీనివాస్ (మాస్టర్ ఇన్ ఫిజియోథెరపీ-స్పోర్ట్స్ మెడిసిన్), డాక్టర్ అభిజీయాల్(కడియాలిస్ట్) బి, పీ, ఈసీజీ, షుగర్, కంటి, ఒబేసిటీ, గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్తో, డైటీషియన్, న్యూరో, స్కెలిటన్, మజిల్, అసెస్మెంట్ తదితర పరీక్షలను ఉచితంగా చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవ రావు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కూన సత్యం గౌడ్, నజిరుద్దీన్, శ్రీధర్ ఆచారి, గిరి నాయుడు, అక్బర్, మణి గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, గౌడ సంఘం నాయకులు పి కిషోర్ గౌడ్, విజయకుమార్ గౌడ్, ప్రేమ్ కుమార్, గౌడ్, జి వినోద్ కుమార్ గౌడ్, శివరాం గౌడ్, రాజశేఖర్ గౌడ్, ఎస్.వెంకట్ గౌడ్, నితీష్ గౌడ్, మణికంఠ గౌడ్, పి సాగర్ గౌడ్, భీమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఏబీసీడీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలి

## - ఎం ఆర్పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళికృష్ణ



**లక్షెట్టిపేట, డిసెంబర్ 01, ( ది క్రైమ్ న్యూస్ ):** ఏబీసీడీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెనిగారపు మురళికృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఎంఆర్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5న ఎంఆర్పీఎస్ పట్టణ, మండల కమిటీలు వేస్తున్నామని, సీనియర్ నాయకులు, ఎంఆర్పీఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఏబీసీడీ వర్గీకరణ ద్వారానే మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. మా వాటాను మేమడుగుతుంటే కొంతమంది ఎందుకు గగ్గోలు పెడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. సమ న్యాయం కావాలనే సుప్రీం కోర్టు ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, సుప్రీం కోర్టు తీర్పును అందరు గౌరవించాలన్నారు. తెలంగాణ సర్కార్ ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని అయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో జరగబోయే ఉద్యమాలకు మాదిగ - మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు చిప్పకుర్తి నారాయణ, కల్లేపల్లి విక్రం, తోటపల్లి మహేందర్, బెడిగం రాజశేఖర్, కమటం ప్రవీణ్, దర్శనాల నవీన్, బడుగు రాజేష్, బోనగిరి దుర్గా ప్రసాద్, బోనగిరి మహేష్, రేగుంట సుధాకర్, అల్లంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేస్తాను

## - ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో ప్రభుత్వ టీచర్స్ సమస్యలు ప్రస్తావిస్తాను

## - టి ఎస్ యూ టి ఫ్ జిల్లా మహాసభలో ముఖ్య అథిదిగా పాల్గొన్న మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్




**కరీంనగర్ టౌన్, డిసెంబర్1(ది క్రైమ్ న్యూస్):** టి ఎస్ యూ టి ఫ్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు, హై స్కూల్లలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని అలాగే ఉర్దూ, ఇంగ్లీష్ మీడియలకు సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉన్నారని మీరందరూ నాకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే మీరు మీ ఉద్యమ జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం పనిచేస్తాను.నేను మీ టీచర్స్ కుటుంబ సభ్యుడినే అని మా కుటుంబంలో కూడ చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని అందుకే మీకు ఉన్న సమస్యలు నాకు తెలుసని వారు అన్నారు.ఇప్పుడు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వారు కేవలం వాళ్ళ సంస్థల అభివృద్ధి కోసం పనిచేస్తారని కానీ నేను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వ్యవస్థ బాగుకోసం పని చేస్తానని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. అందుకే ఇప్పుడు జరుగుతున్న పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా బరిలో దిగుతున్నాను అని అన్నారు.ఇంతకుముందు ఈ నియోజకవర్గం నుండి గెలిచిన వారు నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యల పట్ల శాసనమండలిలో ఎప్పుడూ కూడ ప్రస్తావన తీసుకు నా ముప్పై సంవత్సరాల రాజకీయ జీవితంలో నాకు మీ సమస్యల పట్ల అవగాహన ఉందని నన్ను గెలిపిస్తే కచ్చితంగా మీకు ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు.ఓట్లు నమోదు కోసం మరొకసారి ఎలక్షన్ కమీషన్ అవకాశం ఇచ్చారని నమోదు చేసుకొని వారు ఈ నెల తొమ్మిది తారీకు వరకు నమోదు చేసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ కోరారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఆదివారం నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో కలిసి నవంబర్ 11 నుండి 14 వరకు దేవంపల్లి గురుకుల పాఠశాలలో నిర్వహించిన 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్ కు సంబంధించిన ఫోటో ఆల్బమ్ ను ఎమ్మెల్యే కవ్వంపల్లికి బహుకరించారు. ఈ సందర్భంగా దేవంపల్లి గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం గురుకుల పాఠశాలలను అభివృద్ధి చేసే ఆలోచనలోనే ఉందని త్వరలోనే గురుకులాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు.

# అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - విద్యా బుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు శాలువాలతో సత్కారం





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** ఒకే చోట అలనాడు కలసి చదువుకున్న విద్యార్థులు మళ్ళీ ఆదివారం ఒకే చోట కలిసి మాట ముచ్చట నిర్వహించుకున్న వైనం ఇది. అలనాటి జ్ఞాపకాలు అలనాటి ఉపాధ్యాయుల ముచ్చట్లు అలనాటి చేసినటువంటి పనులు ముచ్చట్లలో లీనమైన విద్యార్థులు. వివరాలకు వెళితే కమాన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 1993-98 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుదీర్ఘకాలం తర్వాత తమ సహచర విద్యార్థులను కలుసుకున్న వారంతా ఒకరి యోగక్షేమాలు మరొకరు కనుక్కొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల విద్యాభ్యాసంలో తమ మద్రాస్ స్మృతులను మరో మారు వేసుకున్నార. ఆట-పాటలు, సాంస్కృతి కార్యక్రమాలతో అని మర్చిపోయి సందడి చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతుగా చేతనివ్వడానికి తీర్మానించుకున్నారు. భవిష్యత్తులో మరోసారి ఆత్మీయ సమ్మేళన నిర్వహించాలని ఆకాంక్షించారు. వీడలేమంటూ విడిపోమంటూ ఆత్మీయంగా వీడ్కోలు తీసుకున్నారు.

# నవంబర్ నెలలో 99శాతం బొగ్గు ఉత్పత్తి

## - 6.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా

## - ఆర్జీ-త్రీ జీఎం సుధాకరరావు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం- త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుధాకరరావు ఆదివారం తెలియజేశారు. ఆర్జీ-త్రీ ఏరియాకు నిర్దేశించిన 5.68 లక్షల టన్నుల లక్ష్యానికిగాను, 5.62 లక్షల టన్నులు 99శాతం బొగ్గు ఉత్పత్తితోపాటు నిర్దేశించిన 43.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి మట్టి వెలికి తీత లక్ష్యానికిగాను, 40.25 లక్షల క్యూబిక్ మీటర్లతో 93శాతం వెలికి తీయడం జరిగిందని, 6.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందన్నారు. గనులవారిగా ఉత్పత్తి వివరాలిలా ఉన్నాయి. ఓసిపి-వన్ గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.54 లక్షల టన్నులు అనగా 78 శాతం, ఓ.సి.పి-టు గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.08 లక్షల టన్నులు అనగా 128 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

# లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లిలో బహిరంగ సభ

- రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రైవేట్ రంగంలో వేలకోట్ల పెట్టుబడులు సాధిస్తూ యువత ఉపాధి కల్పించేలా కృషి
- ముఖ్యమంత్రి సభా స్థలిని పరిశీలించి ఏర్పాట్లపై పత్రికా సమావేశం నిర్వహించిన మంత్రి ఉత్తమ్



**పెద్దపల్లి, డిసెంబర్ -01 ( ది క్రైమ్ న్యూస్ ):** డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద లక్ష మందితో యువ శక్తి బహిరంగ సభ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొంటారని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం పెద్దపల్లి మండలం రంగంపల్లి సబ్టేషన్ వద్ద ముఖ్యమంత్రి సభాస్థలి ప్రాంగణాన్ని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికలలో తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, గత సంవత్సర కాలంలో తెలంగాణ రైతులు ఎస్సీలు ఎస్టీలు, అణగారిన వర్గాలు, మహిళల మేలు కొరకు ప్రభుత్వం పని చేసిందన్నారు.యువతకు ఉపాధి వేగవంతంగా కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. డిసెంబర్ 4న పెద్దపల్లి వేదికగా యువశక్తి కార్యక్రమం పేరుతో బహిరంగ సభ నిర్వహించి గ్రూప్ 4 అభ్యర్థులు, ఇతర పరీక్షలలో ఎంపికై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామన్నారు. ప్రభుత్వంలో పోలీసులు టీచర్లు ఇంజనీర్ గ్రూప్ 1, గ్రూప్ 4 వదలవు అన్ని విభాగాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తున్నామని, అదే కాకుండా ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ, టాస్క్ సెంటర్ వంటివి ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, వీటి ద్వారా ఏర్పాటయ్యే ఐటి, ఫార్మా, మొదలగు రంగాలలో వచ్చే పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, గృహజ్యోతి కింద 24 యూనిట్లో ఉచిత విద్యుత్తు, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు.ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రకటించడంతో ప్రైవేట్ లో అధిక ధరకు సన్న రకాల అమ్ముడు పోతున్నాయని అన్నారు. 40 లక్షల మంది రైతులకు దాదాపు 35 నుంచి 40 వేల కోట్ల ఆదాయం రానుందని అన్నారు. రైతు రుణమాఫీ కింద 4 విడత లలో 24 లక్షల మంది రైతులకు 22 వేలకోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. రైతు బీమా పథకం కొనసాగిస్తున్నామని, పంటల బీమా పథకాన్ని సైతం ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నందున డిసెంబర్ 4న జరిగే సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి





పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,నిన్న ప్రభుత్వం 2740 కోట్లు విడుదల చేసి మరో మూడు లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి చేసిందని అన్నారు. గత ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించ లేకపోయిందని, ప్రతిపక్షాలు అనేక ఆటంకాలు సృష్టించిన ప్పటికీ విజయవంతంగా పరీక్షలు నిర్వహించామన్నారు. డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున రైతులు, యువత మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని , స్థానిక ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్

- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ ట్రస్ట్ - బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణానికి చెందిన పుల్లూరి ఆంజనేయులు మంథని పట్టణంలోని ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఆంజనేయులు తల్లి లక్ష్మి మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. ఆదివారం ఆ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.





## కొలుపునకు సిద్ధమైన
# ముత్యాల పోచమ్మ గుడి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** కమాన్ పూర్ మండల కేంద్రంలో ముత్యాల పోచమ్మ గుడి కొలుపు నకు సిద్ధమైంది. ఆదివరహస్వామి వెళ్లే దారిలో పోచమ్మ కుంట కట్టపై ఈ పోచమ్మ గుడిని ఏర్పాటు చేశారు. గతంలో మంథని ఎమ్మెల్యేగా మంత్రి శ్రీధర్ బాబు ఉన్న సమయంలో ఐదు లక్షల రూపాయలను ఈ గుడికి కేటాయించారు. దీంతో ఆ గుడి నిర్మాణంలో రాజయ్య కీలక పాత్ర వహించారు. దీంతో ఐదు లక్షలతో గుడి గేటు మరియు స్లాబ్ గోడలు పూర్తయ్యాయి. ఈ నెలలో పోచమ్మ కొలుపు నకు సిద్ధమైంది. దీంతో పలు కుల బాంధవులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# ప్రజలతో మమేకమై కలుపుగోలుగా ఉండాలి

- విధుల్లో చురుకుతనం చూయించాలి
- కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** విధుల్లో చురుకుతనం చూపించాలి అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని ఆదివారం రోజున కమాన్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన కానిస్టేబుళ్లు ముత్తె ప్రకాష్ కందుకూరి వంశీకృష్ణ ,జొన్న రాజేష్ కుమార్, నర్మెటి వినోద్, కల్లేపల్లి శ్రీనాథ్, షేర్ల సరిత, బంగారు సంగీత, ఎలుకపల్లి జాహ్నవి లు ఎస్సై కొట్టే ప్రసాద్ కు విధుల్లో జాయినింగ్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై అధికారుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలని అన్నారు. క్రైమ్ జరిగిన చోట తప్పకుండా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై కలుపుగోలుగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రతిక్షణం అలర్ట్ గా ఉండాలని అన్నారు. వీటితోపాటు ఏఎస్ఐ ఖలీల్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ బాపన్న తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో నిర్వహించబోయే నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయండి

-మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** రామగిరి మండల కేంద్రంలోని స్థానిక ఐఎన్టీయూసీ శ్రీపాద భవన్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్ని మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పెద్దపల్లి జిల్లాలో 04-12-2024 బుధవారం రోజున నిర్వహిస్తున్న నిరుద్యోగ విజయోత్సవ సభకు వస్తున్న సందర్భంగా మంథని నియోజవర్గ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, పెద్దపల్లి జిల్లా కాంగ్రెసు పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ అధ్యాపక మద్దతు కోరిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ఆదివారం రోజు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య హాజరై పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ నేను ఉపాధ్యాయ అధ్యాపకుల నిరుద్యోగ పూర్తి మద్దతుతో ఎమ్మెల్సీ బరిలో నిలుస్తున్నానని, తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పక్షాన పోరాడి సమస్యల పరిష్కారానికి మేమంతా కృషి చేశామని గత 18 సంవత్సరాల నుండి పోరాడుతూ ఉన్నామని మన సమస్యల్ని మనమే పరిష్కరించుకునే విధంగా చట్టసభల్లో ప్రైవేటు అధ్యాపకు నుంచి ఒకరిని పంపించారని ఆలోచనతోనే నన్ను ఈ బరిలో నిల్చబెట్టారని అందరూ ప్రైవేటు ఉపాధ్యాయ అధ్యాపక నిరుద్యోగులు అందరు కూడా నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు తెలిపాలని సమావేశంలో ప్రతి ఒక్కరిని పేరుపేరునా వేడుకుంటున్నాను ఎన్రోల్మెంట్ అరక రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం ఇవ్వడం జరిగిందని డిసెంబర్ 9 చివరి తేదీన ముగుస్తుందని ఈ లోగా ఇంకా ఎన్రోల్మెంట్ చేయనివారు త్వరగా చేసుకొని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో టిఎల్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, తాయోద్దీన్, పావని శ్రీనివాస్, కేశవరెడ్డి, ఆర్ఎస్ మూర్తి, బాలరాజు, పత్తి రాజిరెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా

# పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

- రికార్డు స్థాయిలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి
- సన్న రకం ధాన్యం 2800 కంటే తక్కువ ధరకు ప్రైవేట్ లో అమ్మకుండా చర్యలు
- లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లిలో బహిరంగ సభ
- 10 నెలల కాలంలో 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగు నీరు అందే ప్రాజెక్టు చేపట్టాలి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులు, పౌరసరఫరాల విభాగం పై సమీక్ష నిర్వహించిన - రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ధాన్యం కొనుగోలు పై అధికారుల తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.

మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి : స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందని అన్నారు. డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు/ ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100% ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలని అన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని అన్నారు. సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.తక్కువ ఖర్చుతో రైతులకు సాగు నీరు అందించే పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఉత్తమ్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సమృద్ధిగా నీరు అందుబాటులో ఉంటూ, కాస్ట్ బెనిఫిట్ నిష్పత్తి సానుకూలంగా ఉన్న పనులను సంబంధిత ఎమ్మెల్యే లతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు.రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్ ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు. రోళ్ళ వాగు పై క్షేత్రస్థాయి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రాజెక్టులలో సాగు నీరు ఎంత ఉంది, యాసంగి పంటకు ఎంత విడుదల చేస్తాం అనే అంశంపై సమగ్ర ప్రణాళిక తయారు చేసి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించి భూ సేకరణ కోసం అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామని, గౌరవెల్లి కాల్వ పనులు త్వరగా చేపట్టేలా స్థానిక రైతులతో మాట్లాడి కోర్టు కేసు విత్ డ్రా చేయించాలని మంత్రి ప్రజాప్రతినిధులను కోరారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లు 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్, నిర్వహణ కు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు అవసరమైన చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని మంత్రి సూచించారు. పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేయాలని, వచ్చే వానకాలం నాటికి ఆ చెరువులను బాగు చేయాలని మంత్రి ఉత్తమ ఆదేశించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు : సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని, గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు.చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు. వరదల సమయంలో మరమ్మత్తుకు గురైన చెరువులను బాగు చేయాలని, జిల్లాలో ఉన్న చిన్న లిఫ్టుల నిర్వహణ నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానేళ్ళ ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులు, మలక్ పేట రిజర్వాయర్ కాలువ, అప్పర్ మానేరు పనులు ప్రాధాన్యత అందించాలని కోరారు.అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ముఖ్య మంత్రి సభ నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి అంశాల పై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి
- పరికిపండ్ల నరహరి ఐఏఎస్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాల ప్రతి గ్రామానికి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అన్నారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సెంటరనరి కాలని లో భారత రాజ్యాంగం ఆమోదం ఆత్మ గౌరవ సభ డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరికిపండ్ల నరహరి ఐఏఎస్ వచ్చి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. ఒక అతను ఒక 100 విగ్రహాలను ఇస్తానని చెప్పారని ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంకా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంబేద్కర్ ఆశయాలు ఒక లక్ష పుస్తకాలను ప్రచురించి ప్రతి గ్రామంలో పంచాలని అన్నారు. తానే స్వయంగా లక్ష పుస్తకాలు ప్రచురించి ఇస్తానని చెప్పారు. భారత రాజ్యాంగం దళిత బహుజన ఆత్మగౌరవం గురించి వివరించడం జరిగింది. రాజకీయ పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బత్తుల శంకర్, కోఆర్డినేటర్ వరుణ్ కుమార్, బాపన్న, బొంకూరి మధు, నక్క శంకర్, కనుకుంట్ల బానే, కాంగ్రెస్ పార్టీ నుండి గాండ్ల మోహన్, పివి గౌడ్, బిజెపి పార్టీ నుండి మండల అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్, పద్మశాలి సంఘ సభ్యులు కూడా పరికిపండ్ల నరహరి ని ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు సారయ్య ఇతర సభ్యులు ఉన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాల అయిన సందర్భంగా ఈ కార్యక్రమం 10 రోజుల వరకు ఉంటుంది. నవంబర్ 26 నుండి డిసెంబర్ 6 అంబేద్కర్ వర్ధంతి వరకు ఈ యొక్క కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి అని చెప్పారు.

## పేద విద్యార్థినికి కొండబోలు సురేష్

# ఆర్థిక సహాయం



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని రెబ్బ వరం గ్రామానికి చెందిన అన్నం ఉమారాణి కరీంనగర్ లో అగ్రికల్చర్ లో సీటు సాధించ్చింది..అన్నం ఉమారాణి అనే విద్యార్థి కి తండ్రి లేదు,చాలా నిరుపేద కుటుంబం కావడంతో ఉమారాణి పరిస్థితిని ఉపాధ్యాయులు జీవి సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ,వైరా మండలం సోమవరం కు గ్రామానికి చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు కొండ బోలు సురేష్ ఉమారాణి చదువుల ఖర్చుల నిమిత్తం ఐదు వేలు ఆర్థిక సహాయం ను పంపించారు.ఈ మొత్తాన్ని గొల్లపూడిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం లో ఖమ్మం వినాయకా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు పసుమర్తి లక్ష్మణ రావు ద్వారా ఉమా రాణి తల్లి ఆది లక్ష్మీ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి గ్రామ మాజీ సర్పంచి మేడూరి రామారావు,బాణాల వెంకటేశ్వర్లు,షేక్ సైదా, మేడూరి శ్రీను, మడుపల్లి సైదా స్వామి, సింగారపు నరేష్, సవళ్ల రెడ్డి, తిరుమలి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్‌గా కొత్త ప్రకాశ్



**కరీంనగర్ లీగల్, డిసెంబర్ 1 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా కొత్త ప్రకాశ్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదివారము ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లే పెల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ భాద్యులు భూక్య రజనీష్, ఆర్ దేవేందర్ రెడ్డి, శ్రీరాముల కిషన్, ఆర్ ప్రభాకర్, పంజల కుమార స్వామి లకు ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశ్ నియామకంలో పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫివి రాజ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు జనార్ధన్ గౌడ్, డివి రమణ, శ్రీనివాస్ గౌడ్, విలాస్ రావ్, పర్శరాములు, అభినందలు తెలిపారు.

# కృష్ణయ్య జయంతి, వర్ధంతిలను
# అధికారికంగా నిర్వహించాలి

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య జయంతి,వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్, మచ్చ పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్ లు అన్నారు. పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం ముందు అమరవీరుల స్తూపం వద్ద ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు చేస్తున్నటువంటి ఉద్యమాన్ని చూసి, చల్లించిపోయి,తనంతట తానే కాల్చుకొని తొలి అమరుడయ్యాడని, అలాంటి మా ముదిరాజ్ ముద్దుబిడ్డ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అప్పుడే తన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ కృష్ణయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ట్యాంక్ బండ్ పై కృష్ణయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా



ప్రకటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్ర మూర్తి ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు కొండ వెంకన్న ముదిరాజ్, నారబోయిన సోమన్న ముదిరాజ్, తొర్రూరు సొసైటీ అధ్యక్షులు శంకరబోయిన టాకన్న,ఉపాధ్యక్షులు రవి, చెర్లపాలెం సొసైటీ ప్రధాన కార్యదర్శి పులిగుజా మహేష్, పులిగుజా రామచంద్రు, మడిపల్లి సొసైటీ అధ్యక్షులు కాగితం యాకన్న, అమ్మాపురం సొసైటీ సభ్యులు పాక కనకయ్య, పాక యాకయ్య ముదిరాజ్, దుంపల వెంకన్న, సాధు రాములు, అరుణ్ ముదిరాజ్, పూర్ణచందర్ రవి, వెంకన్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ఎస్సీలకు హక్కులు కల్పించాలి

## - రైతు లేనిదే రాజ్యం లేదు - రైతు క్షేమమే - దేశ క్షేమం
## - అన్నం పెట్టే రైతన్నలను ఆదుకోవాలి
## - సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** తాతల తండ్రుల కాలం నుండి ఏజెన్సీ 5వ షెడ్యూల్డు ప్రాంతాల్లో ఎస్టీలతో మమేకమై నివసిస్తున్న ఎస్సీలకు ఏజెన్సీ పై హక్కులు కల్పించాలని, వారు సాగు చేసుకుంటున్న పోడు భూములకు, సాగుభూములకు హక్కు పత్రాలు ఇప్పించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఆదివారం తెలంగాణ రైతు సంక్షేమ సమితి చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సూర్య కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన రైతు సంక్షేమ సమితి 5వ వార్షికోత్సవ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు క్షేమమే దేశ క్షేమం, పాలకుల నిర్లక్ష్యం వల్ల దేశానికి అన్నం పెట్టే రైతన్న జీవితాలు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని, అన్నదాతలను ఆదుకోవాలని, అనే తలంపుతో తెలంగాణ రైతు సంక్షేమ సమితి సంఘాన్ని స్థాపించి, రైతులకు అండగా ఉంటూ, రైతుల సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేస్తూ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు తమ వంతు సహాయం అందిస్తున్న జస్టిస్ చంద్రకుమార్ ని అభినందించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ దళితుల సమస్యలు వివరించారు. ఏజెన్సీ 5 వ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసిస్తున్న దళితులకు పుట్టిన భూమిపై హక్కులు లేక రాజకీయ రిజర్వేషన్ లేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధికి నోచుకోక దయ పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన చెందారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14,19,21 ద్వారా దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి జీవించే







కల్పించిందని , వారికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, విద్య, వైద్యం మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని రాజ్యాంగం చెబుతోందని తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది పాలకులు మారుతున్న కూడా వారి జీవన పరిస్థితి మారడం లేదని గుర్తు చేశారు. జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతు సంక్షేమ సమితి అండగా నిలవాలని వారికి ప్రత్యామ్నాయం చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, కవి రచయిత ఏలేశ్వరం వెంకటేష్ , సామాజిక ఉద్యమకారులు ఉమా మహేశ్వర రావు, ఎరుకల రాజన్న, దుర్గం లింగయ్య, రాష్ట్రంలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, వివిధ జిల్లాల ప్రజా సంఘాల నాయకులు, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జననకు తరలివెళ్లిన నాయకులు..!

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** మాలల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆదివారం హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్సలో నిర్వహించనున్న మాలల సింహ గర్జన బహిరంగ సభకు కమాన్ పూర్ మండల కేంద్రం నుండి మాల సంఘం నాయకులు తరలివెళ్లారు.ముందుగా కమాన్ పూర్ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఎస్సీ వర్గీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి పథకాల వారిగా లబ్ధిపొందిన (59) షెడ్యూల్ కులాల వారిగా వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. అలాగే వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను కులాల వారిగా బహిర్గతం చేయాలని, రాష్టంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 15 నుంచి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ ఫలాలు, దళిత బందు



లబ్ధిదారుల జాబితాను కులాల వారిగా విడుదల చేయాలని, గురుకుల, ఓవర్సీస్ విద్యా రంగాల్లో లబ్ధిపొందిన మాల, మాదిగ ఉప కులాల వారిగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. అలాగే మాలాల పలు న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, గుర్రం లక్ష్మిమల్లు, అంబటి కనకయ్య, దాసరి రామచంద్రం, మట్ట నర్సయ్య, మట్ట రాజయ్య, భూపెల్లి మల్లేష్, దాసరి భీమయ్య, దాసరి గట్టయ్య, కూనమళ్ళ రాజనర్సు, గంధం కృష్ణ, మట్ట శంకర్, మెరుగు కుమార్, గోస్కి లింగయ్య, మహేందర్, శ్రీహరి, మంగ సంతు, ఆటో నర్సయ్యలతో పాటు తదితరులు ఉన్నారు.

# రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సాంకేతికతను రైతు పండుగలో ప్రదర్శన

## - రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను వివరించారు - కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. కిరణ్ పిల్లి,డా. టి. వినోద్ కుమార్







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయంలో బాగంగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం,రామగిరిఖిల్లా వారు గత మూడు రోజులుగా (నవంబర్ 28 నుండి 30వ తేదీ) మహబూబ్ నగర్ జిల్లా బూతుర్ లో జరిగిన రైతు పండుగలో పాల్గొన్నారు. ఈ మూడు రోజుల్లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. కిరణ్ పిల్లి,డా. టి. వినోద్ కుమార్ ఈ ఉత్సవాల్లో పాల్గొని రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను వివరించారు. ఇందులో బాగంగా కెవికె రామగిరిఖిల్లా వారు అందిస్తున్న సాంకేతికతను రైతులకు ప్రదర్శన కోసం పెట్టారు వివిధ సాంకేతిక కరపత్రాలు రైతులకు అందించారు. మహిళా సాధికారతకు కేవీకే రామగిరిఖిల్లా వారు చేస్తున్న కృషిని శిక్షణ కార్యక్రమాలను రైతులకు చూపించారు. మహిళలకు ఆధాయం పెంపొందించడం కోసం కేవీకే అందించిన సోలార్ డ్రైయర్, మగ్గం వర్క్, ఫాబ్రిక్ డ్రైయింగ్,విలువ ఆధారిత పదార్థాలను తయారు చేసుకోవటం గురించి వివరించారు.కొంతకాలంగా రైతులు చూస్తున్న మిరపలో నల్ల తామర పురుగు, వేరుకుల్లు, టమాటాలో సూది పురుగు, కాయతొలుచు పురుగు, వివిధ పండ్ల తోటలలో పండు ఎద, వివిధ వ్యవసాయ పంటల సమస్యలకు నివారణా చర్యలను తెలియజేసారు.ఈ మూడు రోజుల రైతు పండుగలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మంత్రులు బట్టి వికర్మార్క, దామోధర రాజ నర్సింహ, ప్రభుత్వ సలహధారు పోచారం శ్రీనివాస్, ఉద్యానవన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రాజి రెడ్డి, వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ జానయ్య, అధిక సంఖ్యలో రైతులు కృషి విజ్ఞాన కేంద్రం స్టాల్ ను సందర్శించారు.

# జనవరి 19న హైదరాబాద్ లో జరిగే మాదిగల మహా గర్జనకు మద్దతు

## - జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జెండా ఊపి బైక్ ర్యాలీ - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి ఇంజపెల్లి ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్లో జరిగే జనవరి 19న మాదిగల మహా గర్జనకు మద్దతుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది.ఈ యొక్క బైక్ ర్యాలీ వివిధ గ్రామాలలో చేస్తూ ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేనుకుంట్ల కొమురయ్య మాదిగ పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామకాలు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు పేరున ఇస్తున్న ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకే అంటే ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని, రాష్ట్రంలో డప్పు చెప్పు వృత్తిదారులకు 4వేల రూపాయలు పెన్షన్ ప్రకటించాలి. భూసామి పెత్తందారుల చేతుల్లో ఉన్న అసై%శీ%డ్ భూములను మాదిగలకే చెందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలి.మాదిగ చర్మకారులు లిడు క్యాప్ భూములను పరీక్షించే నిధులు మంజూరు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ లో జరిగే మాదిగ, మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ధబ్బేట రవి మాదిగ, భూపాలపల్లీ పట్టణ అధ్యక్షులు రేణుకుంట్లా రాజేందర్ మాదిగ,భూపాలపల్లి మండల ఇన్చార్జి కాంపెల్లి రాజు మాదిగ,చిట్యాల మండల ఇన్చార్జి సలిగంటి శ్రీను మాదిగ, రేగొండ మండల ఇన్చార్జి కోలేపాక సాంబయ్యా మాదిగ , ఘనపూర్ మండల ఇన్చార్జి దూడపాక శ్రీను మాదిగ, శాయంపేట మండల ఇన్చార్జి మసికే సదయ్యా మాదిగ, టేకుమట్ల మండల ఇన్చార్జి బండ సారంగ పాని మాదిగ, జుర్రిగల రమేష్ , దయ్యాల సారంగం, నిమ్మల రాజేష్, లాపాక ఐలయ్యా, బోయ రాజయ్యా, జనగాం రమేష్, జారుపాక శేఖర్, బండి కుమారస్వామి, ఇరుల వెంకటేష్ రాపాక చంద్రయ్యా, ముస్తాదు రవి, గొల్లవైన అనిల్, దోమల శంకర్, కొండముచ్చుల రఘు, బోయ కుమరయ్యా, మాలోతు రాజు, మసికే రాము, ముసుకే సుధాకర్ ,గుండ్ర శంకర్, జాలి మధుకర్, రేగండ్ల మొగిలి,తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారం

## జియో కస్టమర్లకు గుడ్‌న్యూస్..

### మళ్లీ ఉచిత ఆఫర్..సూపర్‌ఫాస్ట్ ఇంటర్నెట్




టెలికమ్యూనికేషన్ రంగంలోకి అడుగుపెట్టిన వెంటనే కోట్లాది మంది కస్టమర్లను కూడగట్టుకున్న జియో ఇప్పుడు తన వినియోగదారులకు మరో శుభవార్త అందించింది. సంస్థ ఎప్పటికప్పుడు అనేక నియమాలను మారుస్తుంది. ఇప్పుడు జియో తన కస్టమర్ల కోసం కొత్త ప్లాన్‌లను తీసుకురావడానికి సిద్ధమవుతోంది. ఈ ప్లాన్ 2024 చూడాలనుకునే వ్యక్తుల కోసం మీకు ఆఫర్ 2024 గురించి తెలుసుకోండి. ఆకాష్ అంబానీకి చెందిన జియో ఈ ఐపీఎల్ సీజన్‌లో 50 రోజుల పాటు ఉచిత బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ ప్లాన్‌ను అందిస్తోంది. జియో ఫైబర్, జియో ఎయిర్ ఫైబర్ కస్టమర్లకు ఇది కొత్త ప్లాన్. ఈ ఆఫర్ 5+% మొబైల్ కనెక్షన్‌పై అందుబాటులో ఉంది. ఇందులో కస్టమర్ బిల్లింగ్ ప్లాన్‌ను కూడామార్చుకోవచ్చు. మీరు ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ లేదా 12నెలల ముందుగా చెల్లించినా ఈ ఆఫర్ మీకు అందుబాటులో ఉంటుంది. మీరు దీన్ని సులభంగా కనెక్ట్ చేయవచ్చు. 50 రోజుల ఉచిత వోచర్‌తో ఇంటి సేవను పొందవచ్చు. బ్రాడ్‌బ్యాండ్ ఇన్‌స్టాల్ చేసిన7 రోజులలోపు ఈవోచర్ క్రెడిట్ చేయబడుతుంది. కస్టమర్‌లు 50రోజుల తగ్గింపు వోచర్‌ను సులభంగా పొందవచ్చు. రాబోయే బిల్లింగ్ సైకిల్‌లో కూడా దీనిని సర్దుబాటు చేయవచ్చు. తగ్గింపు వోచర్ 2 సంవత్సరాల వరకు చెల్లుబాటు అవుతుంది. ఈ ప్లాన్ 30 ఏప్రిల్ 2024 వరకు మాత్రమే చెల్లుబాటుఅవుతుంది. 50రోజులుఉచితంఅంటేజియోమరోసారి డిస్కౌంట్ ఆఫర్‌లోకి ప్రవేశించింది.

### సుజుకి నుంచి సరికొత్త బైక్.. ధర 10.30 లక్షలు..

## దీని ప్రత్యేకత ఎంటో తెలుసా?



సుజుకి శక్తివంతమైన బైక్ 800భారతదేశంలో విడుదల చేసింది. బైక్ ప్రారంభ ధర రూ.10.30 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ కొత్త అడ్వెంచర్ బైక్ భారతదేశంలో మునుపటి 650 స్థానంలో ఉంటుంది. ఈ బైక్ ఇప్పటికే భారతదేశంలో అమ్మకానికి ఉంది. కొత్త 800 బైక్ భారతదేశంలో ఛాంపియన్ ఎల్లో, గ్లాస్ మేట్ మెకానికల్ గ్రే, గ్లాస్ స్పార్కిల్ బ్లాక్ అనే మూడు రంగులలో అందుబాటులో ఉంది. ఆఫ్ రోడ్ కోసం మంచి ఎంపిక సుజుకి అనేది కంపెనీ తాజా అడ్వెంచర్ బైక్. ఈ బైక్ కంపెనీ మిడిల్ వెయిట్ మోటార్‌సైకిల్ శ్రేణిలో ఒకటి. ఈ శ్రేణిలో ఫుల్లీ ఫెయిర్డ్ సుజుకి స్ట్రీట్-ఫోకస్డ్ కూడా ఉన్నాయి. 800 ఒక అడ్వెంచర్ మోడల్. ఈ బైక్ మృదువైన రోడ్లపైనే కాకుండా ఎగుడుదిగుడులు, కొండల రోడ్లపై కూడా బాగా పరుగెడుతుంది. ఇది సుజుకి , స్ట్రీట్-ఫోకస్డ్ నుండి ఇంజిన్‌లను ఉపయోగిస్తుంది. సుజుకి 800 ఒక శక్తివంతమైన అడ్వెంచర్ బైక్. దీనికి రెండు వైపులా షోవా సస్పెన్షన్ ఉంది. దీని ప్రయాణం 220మి.మీ. అందుకే ఈ బైక్ గ్రౌండ్ క్లియరెన్స్ 220%. సస్పెన్షన్ మీ అవసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేయబడుతుంది. ఈ బైక్‌కు వెనుక, ముందు భాగంలో డిస్క్ బ్రేక్‌లు అందించింది కంపెనీ. ఇది డ్యూయల్ ఛానెల్‌ను కూడా ఉంది. ఈ బైక్‌లో 21-అంగుళాల ముందు, 17-అంగుళాల వెనుక స్పోక్ వీల్స్ కొండలను తాకడానికి అమర్చబడి ఉంటాయి.లో రైడ్ మోడ్‌లు, గ్రావెల్ మోడ్‌తో ట్రాక్షన్ కంట్రోల్, రైడ్-బై-వైర్, బై-డైరెక్షనల్ క్విక్‌షిఫ్టర్, అడ్జస్టబుల్ విండ్‌స్క్రీన్ మరియు తక్కువ అసిస్ట్ ఉన్నాయి. ఇది కాకుండా, ఈ బైక్ 5-అంగుళాల స్క్రీన్‌ను కలిగి ఉంది 800ఇజు 776 సమాంతర-ట్విన్ ఇంజన్‌తో శక్తిని పొందుతుంది. ఇది 83 మరియు 78 అవుట్‌పుట్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేయబడింది. భారతీయ మార్కెట్లో, ఈ బైక్ ట్రయంఫ్ టైగర్ 900 నుండి పోటీని ఎదుర్కొంటుంది.

## నవంబర్ నెలలో 274 శాతం బొగ్గు ఉత్పత్తి -0.11 లక్షల టన్నుల బొగ్గు రవాణా

### - అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 01:** నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి నవంబర్ నెలలో నిర్దేశించిన 0.08 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.23 లక్షల టన్నులు అనగా 274 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.11 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు.సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగంలో చేరుతున్న వారు సంబధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

# షారూఖ్ ఖాన్ నుండి జాక్వెలిన్ వరకు..

## బాలీవుడ్ తారలు ఏ ఎలక్ట్రిక్ కార్లు వాడుతున్నారో తెలుసా?




పెరుగుతున్న కాలుష్యం మరియు పెరుగుతున్న ఇంధన ధరలు భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్‌ను పెంచాయి. సాధారణ ప్రజలు కూడా ఇప్పుడు క్రమంగా ఎలక్ట్రిక్ కార్లను ఆదరిస్తున్నారు. కానీ ఎలక్ట్రిక్ కార్లు ఇప్పటికీ ఖరీదైనవి. చాలా మంది బాలీవుడ్ స్టార్స్ కూడా ఇప్పుడు ఎలక్ట్రిక్ కార్ల మోజులో పడ్డారు. ఇప్పుడు చాలా మంది స్టార్లు ఎలక్ట్రిక్ కార్లపై ఆధారపడుతున్నారు. మరి బాలీవుడ్ స్టార్స్ ఎలాంటి ఎలక్ట్రిక్ కార్లు వాడుతున్నారో చూద్దాం. ఈ ఎలక్ట్రిక్ కారు షారూఖ్ సొంతం బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్‌కు కూడా ఎలక్ట్రిక్ కారు ఉంది. నివేదికల ప్రకారం.. షారుఖ్ ఖాన్ దగ్గర అందమైన హ్యుందాయ్ ఎలక్ట్రిక్ కారు ఉంది. ఈ హ్యుందాయ్ కారు మోడల్ పేరు5. హ్యుందాయ్ కంపెనీ ఈ కారును షారుఖ్ ఖాన్‌కు బహుమతిగా ఇచ్చింది. ఆటో ఎక్స్‌పో 2023లో ఈ కారును భారతదేశంలో విడుదల చేశారు. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ బాలీవుడ్ నటి జాక్వెలిన్‌కు కూడా ఎలక్ట్రిక్ కారు ఉంది. ఆమెకు ఎలక్ట్రిక్ కారులో ప్రయాణించడం అంటే ఇష్టం. జర్మన్ కార్ కంపెనీ నుండి జాక్వెలిన్ ఒక లగ్జరీ ఎలక్ట్రిక్ కారు7ని కలిగి ఉంది. రేఖకు ఎలక్ట్రిక్ కారు హిందీ చిత్రసీమలో ఎవర్‌గ్రీన్ నటి అయిన రేఖకు ఎలక్ట్రిక్ కారు కూడా ఉంది. రేఖకు 7 ఎలక్ట్రిక్ కారు కూడా ఉంది. దీని ఖరీదు కోటి రూపాయలు. ఈ కారు బ్యాటరీ సామర్థ్యం 101.7. దీని వల్ల ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 625 కిలోమీటర్ల వరకు పరుగెత్తుతుంది. రితేష్ దేశ్‌ముఖ్: రితీష్ దేశ్‌ముఖ్‌కు కూడా ఎలక్ట్రిక్ కార్లపై క్రేజ్ ఉంది. అతను ఖరీదైన టెస్లా ఎలక్ట్రిక్ కార్ మోడల్ యొక్క లను కూడా కలిగి ఉన్నాడు. అందుకే ఖరీదైన ఎలోన్ మస్క్ కంపెనీ టెస్లా ఎలక్ట్రిక్ కారును కలిగి ఉన్న భారతదేశంలో ఎంపిక చేసిన కొద్దిమందిలో రితేష్ భావూ ఒకరు. సునీల్ శెట్టి బాలీవుడ్ అన్నా సునీల్ శెట్టి. సునీల్ శెట్టికి కూడా ఖరీదైన ఎలక్ట్రిక్ కార్లంటే చాలా ఇష్టం. సునీల్ శెట్టి ఇటీవల బ్రిటిష్ కార్ కంపెనీ మోటార్స్ అత్యంత పొదుపుగా ఉండే కామెట్ ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేశారు.

# స్మార్ట్ ఫోన్ పేలిపోయే ప్రమాదం ఎక్కువ..!

సమ్మర్ సీజన్ ప్రారంభమైంది. ఎండాకాలంలో మీరు మీ చర్మం, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకున్నట్లే, మీ గాడ్జెట్‌లను ఉపయోగిస్తున్నప్పుడు కూడా మీరు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఫోన్‌లు పేలిపోతున్నట్లు అనేక నివేదికలు వచ్చినప్పటికీ, వేసవిలో ఫోన్‌లు పేలిపోయే కేసులు ఎక్కువగా పెరుగుతాయి. గతేడాది వేసవిలో ప్రజల చేతుల్లో, జేబుల్లో ఉంచుకున్న మొబైల్ ఫోన్లు అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఇలాంటి అనేక కేసులు నమోదయ్యాయి. కాగా, అకస్మాత్తుగా ఫోన్ పేలిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మునుపటి డేటాను పరిశీలిస్తే, ఇతర సీజన్‌లతో పోలిస్తే వేసవిలో ఫోన్ పేలిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది. మొబైల్ ఫోన్ పేలిపోవడానికి గల కారణలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

వేసవిలో స్మార్ట్ ఫోన్ పేలిపోయే ప్రమాదం..! విపరీతమైన వేడి, ఎండకు నేరుగా ఎక్స్‌పోజ్ కావడం కారణంగా ఫోన్ కూడా వేడెక్కుతుంది. అలాంటప్పుడు ఫోన్ పేలిపోయే అవకాశాలు పెరుగుతాయి. పాత స్మార్ట్‌ఫోన్‌లలో ఈ అవకాశం ఎక్కువ. అయితే, తాజా ఫీచర్లతో కూడిన ఫోన్‌లు మంచి ప్రాసెసర్, బ్యాటరీతో వస్తున్నాయి. ఇలాంటి ఫోన్లు పగిలిపోయే అవకాశాలను తగ్గిస్తుంది. చాలా కంపెనీలు లిథియం-అయాన్ బ్యాటరీలతో ఫోన్‌లను ఉత్పత్తి చేస్తాయి. అటువంటి బ్యాటరీ భాగాలు కరిగిపోతాయి. అప్పుడు ఫోన్ పేలిపోయే అవకాశం కూడా పెరుగుతుంది. ఫోన్ వేడెక్కినా లేదా బ్యాటరీ పనిచేయకపోయినా పేలిపోయే అవకాశం కూడా ఉంది. మీ ఫోన్ విషయంలో ఇలాంటి తప్పులు చేయకండి.. మీరు స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు వేసవిలో మీరు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీ ఫోన్ తరచుగా వేడెక్కుతుంటే లేదా హీటింగ్ సమస్యలు ఉంటే, మీరు మీ ఫోన్ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఫోన్‌ను పర్సులో లేదా జేబులో పెట్టుకోవద్దు ఎక్కువ ఎండలోకి వెళ్లినప్పుడు కూడా ఫోన్ వేడేక్కే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు ఫోన్‌తో బయటకు వెళ్లేటప్పుడు, ఫోన్‌ను మీ జేబులో లేదా పర్సులో ఎక్కువసేపు ఉంచుకోకుండా ఉండటం చాలా ముఖ్యం. ఒకవేళ ఉంచుకున్నా ఫోన్‌కి ఎండ నేరుగా తగలకుండా చూసుకోవటం ముఖ్యం. లేదంటే ఫోన్ వేడెక్కడం వల్ల పేలిపోవచ్చు. ఫోన్ కవర్ ఉపయోగించవద్దు స్మార్ట్‌ఫోన్‌పై కవర్‌ను ఉంచడం కూడా సరైనది కాదు. ఇది తాపన సమస్యలను కూడా కలిగిస్తుంది. దాంతో మీ ఫోన్ పేలిపోవచ్చు. బ్యాటరీ కూడా కారణం కావచ్చు ఫోన్ పేలడానికి బ్యాటరీ కూడా ఒక కారణం. ఎక్కువ సేపు ఛార్జింగ్ పెట్టడం వల్ల ఫోన్ బ్యాటరీపై ఎక్కువ భారం పడుతుందని, ఆపై హీటింగ్ సమస్యలు మొదలవుతాయని చెబుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఫోన్ పేలిపోయే అవకాశం పెరుగుతుంది.



## పెళ్లి ఖర్చులకు రుణం కావాలా.? మార్గాలు ఇవే..



పెళ్లి చేసి చూడు, ఇల్లు కట్టి చూడు అని చెబుతుంటారు. పెళ్లికి జీవితంలో ఉన్న ప్రాధాన్యత అలాంటిది. అందుకే ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో ఎంతో ప్రాధాన్యత ఇస్తుంటారు. ఎవరి స్థోమతకు తగ్గట్లు వాళ్లు వివాహాన్ని గ్రాండ్‌గా చేసుకుంటారు. అయితే ఇటీవల పెళ్లి ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి. దీంతో పెళ్లిలకు కూడా రుణాలు తీసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇంతకీ పెళ్లికి రుణం ఎక్కడ తీసుకోవచ్చు.? ఇప్పుడు తెలుసుకుందాం.. పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు మొదలు ప్రైవేట్ బ్యాంకుల వరకు పెళ్లిలకు ప్రత్యేకంగా రుణాలు అందిస్తున్నాయి. యాక్సిస్, బజాజ్, ఐసీఐసీఐ ఇలా ప్రముఖ బ్యాంకులన్నీ పర్సనల్ లోన్‌లో భాగంగా మ్యారేజ్ లోన్స్ సైతం అందిస్తున్నారు. ఇందులో భాగంగా 9 శాతం ప్రారంభ వడ్డీతో రుణాలు అందిస్తున్నారు. ఒకవేళ రుణం తీసుకోవడం ఇష్టం లేకపోతే మీ పీఎఫ్ ఖాతా నుంచి కూడా డబ్బులు పొందొచ్చు. మీరు ఉద్యోగంలో చేరి ఏడేళ్లు గడిస్తే మీ పీఎఫ్ మొత్తం నుంచి రూ. 50,000 వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంది. ఎలాంటి వడ్డీ చెల్లించకుండానే మీరు దాచుకున్న సొమ్మును ఉపయోగించుకోవచ్చు. ఒకవేళ మీరు ఎల్ఐసీ చెల్లిస్తుంటే కూడా పెళ్లికి రుణం తీసుకోవచ్చు. మీ పాలసీ విలువలో 80 నుంచి 90 శాతం వరకు రుణం రూపం రూపంలో తీసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. వడ్డీ కూడా తక్కువగానే ఉంటుంది. ఇక తక్కువ వడ్డీతో రుణం పొందాలనుకునే వారికి అందుబాటులో ఉన్న మరో బెస్ట్ ఆప్షన్ గోల్డ్ లోన్. దీంతో క్షణాల్లో లోన్‌ను పొందొచ్చు. ఇందుకోసం సిబిల్ స్కోర్ లాంటివి ఏలాంటి అవసరం ఉండదు. మీకు రెగ్యులర్ ఇనకమ్ ఉండి సిబిల్ స్కోర్ బాగుంటే పర్సనల్ లోన్ ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. తక్కువ వడ్డీతోనే కొన్ని బ్యాంకులు రుణాన్ని అందిస్తున్నారు. 12 నెలల నుంచి 60 నెలల్లో తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించవచ్చు.

## మీ ఆధార్ నంబర్ మర్చిపోయారా? మీకు అత్యవసరంగా కావాలంటే ఇలా చేయండి

ఆధార్.. ఇది ప్రతి ఒక్కరికి ముఖ్యమైన పత్రంగా మారిపోయింది. ఆధార్ లేనిది ఏ పని జరగదు. ఇది ఐడి ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్ డాక్యుమెంట్. 12 అంకెల ఆధార్ నంబర్ అనేక పనులకు ఉపయోగించబడుతుంది. కొన్నిసార్లు ఆధార్ కార్డు పోయినా దాని నంబర్ కూడా మరచిపోయే అవకాశం ఉంటుంది.అయితే ఎన్‌రోల్‌మెంట్ నంబర్ తెలిస్తే, ఆధార్ నంబర్‌ను గుర్తించవచ్చు. మీకు ఎన్‌రోల్‌మెంట్ నంబర్ కూడా తెలియకపోతే? ఆధార్ నంబర్‌ను తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది చాలా సులభం వెబ్‌సైట్‌లో మర్చిపోయిన ఆధార్ నంబర్‌ను కనుగొనవచ్చు. అయితే ఆధార్ కార్డులో మీ పేరు, దానితో నమోదైన మొబైల్ నంబర్ ఉంటే చాలు. ఆధార్ నంబర్‌ను సులభంగా కనుగొనవచ్చు. ఆధార్ నంబర్‌ను కనుగొనడానికి సులభమైన మార్గం: మరచిపోయిన ఆధార్ నంబర్‌ను తిరిగి పొందడానికి క్రింది లింక్‌ను క్లిక్ చేయండి: ఇక్కడ ఆధార్ కార్డ్‌లో మీ పూర్తి పేరు, ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్ లేదా ఇమెయిల్ ఐడిని నమోదు చేయండి. క్యాప్చా ఎంటర్ చేసి పొందండి. ఆపై మీ మొబైల్ నంబర్‌కు పంపిన ని నమోదు చేసి సమర్పించండి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ద్వారా ఆధార్ నంబర్ పంపబడుతుంది మొబైల్ నంబర్ కూడా తెలియకపోతే ఇలా.. మీరు మీ మొబైల్ నంబర్‌ను ఆధార్‌తో లింక్ చేయకపోతే, మీరు దానిని మరచిపోయినట్లయితే ఆధార్ నంబర్‌ను పొందే అవకాశం ఉంది. అందుకు ఆధార్ కేంద్రానికి వెళ్లి ప్రింట్ ఆధార్ సర్వీస్ పొందండి. ఆధార్ కేంద్రానికి వెళ్లి మీ పేరు, నగరం తదితర వివరాలను నమోదు చేయండి. వేలిముద్ర మొదలైన బయోమెట్రిక్ సమాచారాన్ని అందించండి. అది సరిపోతుంటే అక్కడ మీకు ఆధార్ కార్డు జారీ చేయబడుతుంది. అలాగే, 1947 నంబర్‌కు కాల్ చేసి, కాల్‌లో మీ పేరు, చిరునామా మొదలైనవి ఆపరేటర్‌కు చెప్పండి. వారు మీకు ఆధార్ నంబర్‌ను చెబుతారు.

## ఫ్లిప్‌కార్ట్‌లో స్మార్ట్‌ఫోన్ ఆర్డర్.. బాక్స్ ఓపెన్ చేయగా కస్టమర్ షాక్.. అందులో ఏమొచ్చిందో తెలిస్తే..!

కామర్స్ సైట్‌ల నుండి ఆర్డర్ చేసిన తర్వాత కస్టమర్‌లు వేరే ఉత్పత్తిని స్వీకరిస్తున్నట్లు తరచుగా నివేదికలు వస్తున్నాయి. ఇప్పుడు అలాంటి ఉదంతం ఘజియాబాద్ నుంచి వెలుగులోకి వచ్చింది. ఒక వ్యక్తి మార్చి 28 న ఫ్లిప్‌కార్ట్ నుండి 22 వేల రూపాయల విలువైన స్మార్ట్‌ఫోన్‌ను ఆర్డర్ చేశాడు. ఉత్పత్తి అదే రోజు పంపిణీ చేసింది కంపెనీ. కానీ వినియోగదారు ప్యాకేజ్‌ని అన్‌బాక్స్ చేయగా, లోపల రాయి కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు. నివేదికల ప్రకారం.. వినియోగదారులకు స్మార్ట్‌ఫోన్‌కు బదులుగా రాయి వచ్చింది. ఈ రాయి కూడా స్మార్ట్ ఫోన్ లానే ప్యాక్ చేయడం విశేషం. ఈ ప్రోడక్ట్ చూసిన తర్వాత, కస్టమర్ దాని గురించి కంపెనీ ఫిర్యాదు చేశాడు. ఫోన్ బదులు రాయి వచ్చిందని, తిరిగి తనకు ఫోన్‌ను పంపాలని అభ్యర్థించారు. అయితే దీన్ని అంగీకరించేందుకు కంపెనీ నిరాకరించింది. అప్పుడు వినియోగదారు తమ మొత్తం సమస్యను'లో పంచుకున్నారు. కొరియర్ భాగస్వామి ప్యాకేజీని తిరిగి ఇవ్వడానికి నిరాకరించినట్లు సదరు వ్యక్తి తెలిపాడు. యూజర్ 256 30 5+ని ఆర్డర్ చేసినట్లు స్క్రీన్‌షాట్ ద్వారా వెల్లడించారు. అయితే, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఫ్లిప్‌కార్ట్, ఆర్డర్ వివరాలను షేర్ చేయాల్సిందిగా వినియోగదారులను కోరింది. ఫ్లిప్‌కార్ట్ కూడా వినియోగదారులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. అలాగే ఫేక్ అకౌంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫ్లిప్‌కార్ట్ వినియోగదారులను కోరింది. ఒక కస్టమర్ ఇలాంటి తప్పుడు ఉత్పత్తిని పొందడం ఇదే మొదటిసారి కాదు. ఇలాంటి ఘటనలు ఇంతకు ముందు చాలా సార్లు జరిగాయి. కాశ్మీర్‌లో నివసిస్తున్న ఒక వినియోగదారు ఇటీవల నథింగ్ ఫోన్ 2ని ఆర్డర్ చేశారు. కానీ, అన్‌బాక్స్ చేయగా అందులో మరో స్మార్ట్‌ఫోన్ వచ్చింది. ఇప్పుడు మరో ఉదంతం వెలుగులోకి వచ్చింది.

## పెట్టుబడి తక్కువ.. లాభం ఎక్కువ.. అస్సలు రిస్క్ ఉండని బెస్ట్ మ్యూచువల్ ఫండ్స్ ఇవే..

మ్యూచువల్ ఫండ్స్ కు ఇటీవల ఆదరణ బాగా పెరిగింది. చాలా మంది వీటిలో పెట్టుబడులు పెడుతున్నారు. గతంలో బ్యాంకుల్లో ఫిక్స్ డ్ డిపాజిట్లు ఎక్కువగా చేసేవారు. ప్రస్తుతం వాటితో పాటు మ్యూచువల్ ఫండ్స్ లోనూ పెట్టుబడులు పెడుతున్నారు. కొంచెం రిస్క్ ఉన్నా రాబడి అధికంగా ఉండడమే దీనికి కారణం. సాధారణంగా మన దేశంలో స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు ఎక్కువగా పెడుతుంటారు. వీటిలో ఉండే కొన్ని నష్టాలను భరించలేనివారు మ్యూచువల్ ఫండ్స్ ను ఎంచుకుంటారు. ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు బాగా పెరుగుతున్నాయి. మెరుగైన రాబడిని కోరుకునేవారందరికీ ఇవి అనుకూలంగా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్ ద్వారా ఈక్విటీలో డబ్బు పెట్టడం బాగా ఎక్కువైంది. ఈ విధానం అత్యంత ప్రజాదరణ పొందింది. వ్యక్తిగత స్టాక్‌లు, బాండ్లతో పోల్చినప్పుడు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లు మంచి రాబడితో పాటు తక్కువ నష్టాన్ని కలిగిస్తాయి. అనేక మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. వాటిలో అధిక ఆదాయాన్ని ఇచ్చే ఈటీఎఫ్ మ్యూచువల్ ఫండ్స్ గురించి తెలుసుకుందాం. ప్రత్యేకంగా నాలుగు రకాల ఫండ్స్ వివరాలు.. వాటి నుంచి వచ్చే రాబడి తదితర వివరాలను పరిశీలిద్దాం.. నిప్పాన్ ఇండియా ఈటీఎఫ్ నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్.. నిప్పాన్ ఇండియా ఈటీఎఫ్ పీఎస్‌యూ బ్యాంక్ పెట్టుబడిదారులకు ఎంతో అనుకూలంగా ఉంది. ఈ మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెడితే మూడేళ్లలో మనకు వచ్చే రాబడి 227.94 శాతంగా ఉంది. ఉదాహరణకు ఈ ఈటీఎఫ్‌లో రూ.1,00,000 పెట్టుబడి పెడితే, మూడేళ్ల తర్వాత రూ.3,27,940 లభిస్తాయి. అంటే మ్యూచువల్ ఫండ్ మూడేళ్ల వార్షిక రాబడి 48.4 శాతంగా ఉంది. కోటక్ నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఈటీఎఫ్.. ఈ ఫండ్ కూడా పెట్టుబడి దారులకు మంచి రాబడిని ఇస్తుంది. దీని ద్వారా మూడు సంవత్సరాలలో 227.49 శాతం రాబడి వస్తుంది. దీనిలో రూ.1,00,000 ఇన్వెస్ట్ చేస్తే మూడేళ్ల తర్వాత రూ.3,27,490 పొందుతారు. అంటే మూడేళ్ల వార్షిక రాబడి 48.40 శాతం. ఏబీఎస్ఎల్ పీఎస్‌యూ ఈక్విటీ ఫండ్.. దీనిపూర్తి పేరు ఆదిత్య బిర్లా సన్ లైఫ్ పీఎస్ యూ ఈక్విటీ ఫండ్. ఇది కూడా పెట్టుబడిదారులకు మంచి ఎంపిక. రాబడి కూడా చాలా బాగుంది. మూడేళ్ల సంపూర్ణ రాబడి 183.55 శాతంగా ఉంది. మ్యూచువల్ ఫండ్‌లో రూ.1,00,000 ఇన్వెస్ట్ చేస్తే మూడేళ్లలో రూ.2,83,550 వస్తుంది. ఫండ్ వార్షిక మూడేళ్ల రాబడి 41.45 శాతం. క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్.. ఈ ఫండ్ కూడా మూడేళ్లలో పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించింది. ఫండ్ నుంచి మూడు సంవత్సరాలలో వచ్చే రాబడి 193.15 శాతంగా ఉంది. దీనిలో రూ.1,00,000 పెట్టుబడి పెడితే మూడేళ్లలో రూ.2,93,150 పొందుతారు.

# చందన

# అమ్మ చెప్పిన మాటే.. ఇప్పుడీ స్థాయికి!



ప్రీతిక మెహతాను వరల్డ్ ఎకనామిక్ ఫోరం 'గ్లోబల్ షార్పర్'గా గుర్తించింది. చండీగఢ్‌కు చెందిన ప్రీతిక బహుముఖ ప్రజ్ఞాశాలి. గణిత మేధావి, డేటా సైంటిస్ట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్‌పర్ట్‌గా పేరు తెచ్చుకున్న ప్రీతిక 'బటర్‌నట్ ఏఐ'తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా రాణిస్తోంది. మరోవైపు మోటివేషనల్ స్పీకర్‌గా ఎంతోమందికి ధైర్యాన్ని ఇస్తోంది. మార్గనిర్దేశం చేస్తోంది. లెక్కలు అంటే చాలామంది పిల్లలకు భయం. అయితే చిన్నప్పటి నుంచి ప్రీతికకు లెక్కలు అంటే చెప్పలేనంత ఇష్టం. బొమ్మలు వేయడం అంటే కూడా ఇష్టం. పద్నాలుగు సంవత్సరాల వయసులో కోడింగ్ నేర్చుకోవడం మొదలుపెట్టింది. ఒక ప్రొడక్ట్ స్టార్టప్‌లో తొలి ఉద్యోగం చేస్తున్నప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఆసక్తి పెరిగింది. దాంతో ఉద్యోగాన్ని వదులుకొని న్యూయార్క్‌లోని స్టేట్ యూనివర్శిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మాస్టర్స్ చేసింది. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు ఖర్చుల కోసం ఒక రెస్టారెంట్‌లో పనిచేసేది. గ్రాడ్యుయేషన్ సెర్మనీకి ప్రీతిక తల్లి అమెరికాకు వచ్చింది. తల్లిని తన ప్రొఫెసర్‌కు పరిచయం చేసింది. 'మీ అమ్మాయి బ్రైట్ స్టూడెంట్. క్లాస్‌రూమ్‌లో లోతైన ప్రశ్నలు అడిగేది. మీ కూతురికి మంచి భవిష్యత్ ఉంది' అంటూ ఆ ప్రొఫెసర్ ప్రీతికపై ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రొఫెసర్ మాటలు విన్న తరువాత ప్రీతికకు తన మీద ఉన్న నమ్మకం రెట్టింపు అయింది. 'యస్. నేను సాధించగలను' అనుకుంది. బోస్టన్‌లోని 'బ్యాంక్ ఆఫ్ అమెరికా'లో పనిచేసే అవకాశం ప్రీతికకు వచ్చింది. అయితే సొంతంగా ఏదైనా సాధించాలనే లక్ష్యంతో అధిక వేతనంతో కూడిన ఉద్యోగానికి రాజీనామా చేసింది. ప్రీతిక నిర్ణయం కుటుంబ సభ్యులతో సహా చాలామందికి నచ్చలేదు. 'బ్యాంక్ ఆఫ్ అమెరికాలో ఉద్యోగ జీవితం బాగున్నప్పటికీ నాలో ఉన్న అన్ని టాలెంట్స్‌ను ఉపయోగించుకునే అవకాశం దొరకలేదు' అంటూ గతాన్ని గుర్తు చేసుకుంటుంది ప్రీతిక. అమెరికా నుంచి వచ్చిన తరువాత పిల్లలకు కోడింగ్ నేర్పించడానికి 'కిడ్డీకోడర్స్'ను స్టార్ట్ చేసి పన్నెండు దేశాలకు వెళ్లింది. ఆ తరువాత సాక్‌సోహో.కామ్‌తో మెన్స్ ఫ్యాషన్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.'మెన్స్ ఫ్యాషన్ ఇండస్ట్రీలో మంచి అవకాశాలు ఉన్నాయని రిసెర్చ్ ద్వారా తెలుసుకున్నాను. ఈ స్పేస్‌లో గ్లోబల్ స్టార్టప్ నిర్మించవచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సాక్‌సోహో మొదలు పెట్టాను' అంటుంది ప్రీతిక.తనకు పట్టు ఉన్న డేటా, ఏఐ సబ్జెక్ట్‌లతో కస్టమర్‌ల వ్యక్తిగత అనుభవాలతో కంపెనీని బిల్డ్ చేసింది. యూఎస్‌లో చదువుకునే రోజుల్లోపార్ట్‌టైమ్ ఉద్యోగిగా ఒక ఇటాలియన్ రెస్టారెంట్‌లో పనిచేసింది. అది కస్టమర్%-%ఫేసింగ్ జాబ్ కావడం వల్ల ఎన్నో విషయాలపై అవగాహన వచ్చింది. ఆ జ్ఞానం 'సాక్‌సోహో'కు ఉపయోగపడింది. డైరెక్ట్%-%టు%-%కన్స్యూమర్ ఫ్యాషన్ బ్రాండ్ 'సాక్‌సోహో' తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా విజయకేతనం ఎగరేసింది ప్రీతిక. 'మనపై మనకు ఉన్న నమ్మకమే శక్తి. దానితో ఎన్ని విజయాలైనా సాధించవచ్చు' అంటుంది ప్రీతిక మెహతా. మార్గనిర్దేశం..'ఉన్నత స్థానానికి చేరుకున్న మహిళలకు తమ స్థాయిని కా?డుకోవడానికి రెట్టింపు కష్టపడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో లక్ష్యసాధనకు సంబంధించి అమ్మాయిలకు మార్గనిర్దేశం చేయడానికి వారికి సమయం దొరకదు' అంటున్న ప్రీతిక ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికి లక్ష్యసాధన విషయంలో అమ్మాయిలకు మార్గనిర్దేశం చేయడానికి ఎన్నో సమావేశాల్లోపాల్గొంది. ఎంటర్‌ప్రెన్యూర్‌గానే కాదు మోటివేషనల్ స్పీకర్‌గా కూడా మంచి పేరు తెచ్చుకుంది. 'థింక్. లెర్న్. డిసైడ్ విత్ యువర్ ఓన్ హెడ్ అండ్ హార్ట్' అనేది ఎన్నో సమావేశాలలో ప్రీతిక నుంచి వినిపించే మాట.అమ్మ చెప్పిన మాట..చదువుకునే రోజుల్లో ఎందరో విజేతల కథలు నాకు స్ఫూర్తి ఇచ్చాయి. అదే సమయంలో 'ప్రతి రంగంలో పురుషులతో పోల్చితే మహిళా విజేతలు ఎందుకు తక్కువగా ఉన్నారు?' అని ఆలోచించేదాన్ని. ఈ ఆలోచనలతోనే నా వంతుగా ఏదైనా సాధించాలనే పట్టుదల పెరిగింది. చిన్నప్పుడు స్కూల్ మార్చమని ఇంట్లో గొడవ చేశాను. దీనికి కారణం క్లాసులో 80 మంది స్టూడెంట్స్ ఉండడం. 'ఇంత మంది మధ్య నేను టాపర్‌గా ఎలా ఉండగలను' అన్నాను.'ఇరవైమందిలో ఎలాగైతే టాపర్‌గా నిలిచావో 80 మందిలో కూడా టాపర్‌గా నిలవాలి' అని అమ్మ చెప్పింది. వందమందిలో రాణించగలిగినప్పుడు వెయ్యిమందిలో కూడా రాణించగలం అనే సత్యం బోధపడింది. మనలో సామర్థ్యం ఉన్నప్పుడు సంఖ్య ముఖ్యం కాదు. ఒకవైపు భవిష్యత్ లక్ష్యాలు. మరోవైపు ఇరుగు పొరుగు వారి సూటిపోటి మాటలు. 'ఈ డ్రెస్‌తో బయటికి వెళతావా?' 'అబ్బాయిలా పొడుగ్గా పెరుగుతున్నావేమిటి?'... ఇలాంటి నాన్‌సెన్స్ మైండ్‌సెట్ కామెంట్స్ చిరాకు కలిగించేవి కానీ నా భవిష్యత్ లక్ష్యాలను నీరుగార్చలేకపోయాయి. మన దేశంలోనే కాదు అమెరికాలోనూ వృత్తిజీవితంలో లింగవివక్షతను ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి వాటికి చిన్నబుచ్చుకోకుండా టాలెంట్‌తోనే సమాధానం చె?్పను.

## రైజింగ్ స్టార్: 16 ఏళ్లకే రూ.100 కోట్ల ఏఐ స్టార్టప్




పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టు టెక్ పరిశ్రమలోకి తన ఘనతను చాటుకుందో 16 ఏళ్ల బాలిక. డెల్వ్.ఏఐ స్టార్టప్‌తో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. రూ.100 కోట్ల విలువతో సక్సెస్ రూల్స్‌ను తిరగరాసింది ఈ యువ పారిశ్రామిక వేత్త. ఈ సంస్థ పరిశోధన కోసం డేటా వెలికితీతకు సంబందించిన సేవలను అందిస్తుంది. ఇప్పుడు తన సంస్థలో పది మందికి ఉపాధి కల్పిస్తోంది. ప్రాంజలి అవస్థి 2022లోని ప్రారంభించింది. ఈ స్టార్టప్ ఇప్పటికే రూ.100 కోట్ల (12 మిలియన్ల డాలర్లు) విలువను కలిగి ఉంది. డెల్వ్.ఏఐ లింక్డ్‌ఇన్ ప్రొఫైల్ ఇప్పటికే 10 మంది ప్రత్యేక నిపుణుల బృందాన్ని కలిగి ఉండటం విశేషం. పాఠశాలల్లో కంప్యూటర్ సైన్స్ విద్యను ప్రోత్సహించడం ద్వారా ఆమె తండ్రి అవస్థి ఉన్నతికి పునాది వేశారు. ఈ ప్రోత్సాహంతోనే ఆమెను కేవలం ఏడు సంవత్సరాల వయస్సులో కోడింగ్ ప్రారంభించింది. ఆమెకు 11 ఏళ్లన్నపుడు కుటుంబం భారతదేశం నుంచి ఫ్లోరిడాకు మారింది. 13 ఏళ్ల వయసులో ఫ్లోరిడా ఇంటర్నేషనల్ యూనివర్శిటీకి చెందిన రీసెర్చ్ ల్యాబ్స్‌లో ఆమె ఇంటర్న్‌షిప్ ద్వారా వ్యాపార ప్రపంచంలోకి ఆమె ప్రవేశించింది. ఇంటర్న్‌షిప్ సమయంలో, కోవిడ్ మహమ్మారి కారణంగా వర్చువల్ హైస్కూల్‌లో చదువుతున్నప్పుడు ప్రాంజలి మెషిన్ లెర్నింగ్ ప్రాజెక్ట్‌లలోకి ప్రవేశించింది. ఓపెన్ బీటా విడుద లైన క్రమంలోనే ఈ వెంచర్ కూడా మొదలైంది. హైస్కూల్ విద్యార్థిని లూసీ గువో, బ్యాకెండ్ క్యాపిటల్‌కు చెందిన డేవ్ ఫాంటెనోట్ నాయకత్వంలో మియామిలో %ూ×% స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లోకి అడుగుపెట్టింది. తరువాత ఆన్ డెక్, విలేజ్ గ్లోబల్ నుంచి పెట్టుబడులను పొందడంలో యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ అవస్థికి సహాయపడింది. ఆ తర్వాత ఆమె వ్యాపార ప్రయాణం ప్రారంభమైంది. ప్రాంజలి అవస్తి తన కంపెనీని జనవరి 2022లో స్థాపించింది. దాదాపు రూ3.7 కోట్లతో ప్రారంభ నిధులను సేకరించింది. కేవలం ఒక ఏడాదిలోనే రూ100 కోట్లకు చేరింది.

## బరువు తగ్గాలని రైస్‌కి దూరంగా ఉంటున్నారా? ఫిట్‌నెస్ కోచ్ ఏమంటున్నారంటే..

బరువు తగ్గేందుకు రకరకాల డైట్‌లు ఫాలో అవుతాం. ముఖ్యంగా రైస్‌ని దూరంగా ఉంచుతారు. ఎక్కువగా పండ్లు, చిరుధాన్యాల మీద ఆధారపడుతుంటారు. ఒక్కోసారి నచ్చిన కూర ఉన్న కూడా బరువు విషయం గుర్తించి భారంగా దూరం పెట్టేస్తాం రైస్‌ని. ఇంతకి రైస్ వల్లే బరువు పెరిగిపోతామా? దీనిపై ఫిట్‌నెస్ కోచ్‌లు ఏమంటున్నారంటే.. చాలామంది బరువు విషయంలో చాలా అపోహలు ఉన్నాయి. అ?న్నంతో బరువు ముడిపడి ఉందని నమ్ముతుంటారు. అందువల్ల అన్నం తినడం తగ్గించేస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గే యత్నంలో అన్నంకి దూరంగా ఉంటారు. అయితే ఇది ఎంతమాత్ర నిజం కాదని తేల్చి చెబుతున్నారు ఫిట్‌నెస్ కోచ్ సిమ్రాన్. బరువు తగ్గడంలో రైస్‌ని హాయిగా తింటూనే ఎలా నియంత్రించవచ్చో వివరించారు. ఎలాంటి చింత లేకుండా హాయిగా రైస్‌ని ఆస్వాదిస్తూ తినొచ్చని చెబుతున్నారు. అందుకోసం చేయాల్సింది ఏంటో వెల్లడించారు. భోజనం తినడానికి కనీసం 10 నుంచి 12 నిమిషాల ముందు ఒక గ్లాస్ నీటిని హాయిగా తీసుకోండి. తర్వాత మంచి సలాడ్ కొద్దిగా తీసుకోండి. ఆ తర్వాత నచ్చిన భోజనం హాయిగా తినండి. ప్రతి ముద్దను ఆస్వాదిస్తూ తినండి. అలాగే పెరుగు అన్నం కూడా స్కిప్ చెయ్యొద్దు మంచిగా లాగించేయండని చెబుతున్నారు ఫిట్‌నెస్ కోచ్ సిమ్రాన్. అంతేగాదు అన్నం తినడం వల్ల మధుమేహం రాదని, కేవలం అతిగా తినటం వల్ల వస్తుందని చెప్పారు. అలాగే యాక్టివ్‌గా ఉండేందుకు యత్నించండి, సమతుల్య ఆహారం బాగా తినండి, కాస్త కామన్ సెన్స్‌తో వ్యవహరిస్తూ నెట్టింట్‌లో చెప్పే ప్రతి చిట్కాను ఫాలో అవ్వకండి అని చెబుతున్నారు. అన్న తినడం వల్ల బరువు పెరుగుతాం అనే భావనను వదిలించుకోండి. శరీరం హెల్తీగా ఉండాలంటే మనస్ఫూర్తిగా అన్నం తినాలనే విషయాన్ని గ్రహించండి.

# ఆ ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే బరువు తగ్గుతారు! పోషకాహార నిపుణులు



బరువు తగ్గే ప్రయాణంలో చాలా మంది పలు రకాల వర్కౌట్‌లు, డైట్‌పై దృష్టిపెడతారు. కానీ ఎలాంటి ఆహారం తీసుకుంటే బరువు తగ్గుతున్నాం అనేదాన్ని గమనించరని పోషకాహార నిపుణురాలు ఖ్యాతి రూపాని అంటున్నారు. మన తీసుకునే ఆహారంలో ఆరోగ్యకరంగా ఉండే ఆహారాలు మన బరువు తగ్గేందుకు ఆటంకం కలిగిస్తాయని చెబుతున్నారు. అలాంటి వాటిని ఎంత మేర వరకు తీసుకుంటే బెటర్ అనేది అంచనా వేసి తీసుకోవాలని తెలిపారు. అలాగే ఎక్కువ కేలరీల ఆహారం తీసుకున్న రోజు కచ్చితంగా బాగా హెల్తీగా ఉండే ఆహారాలను తీసుకోకుండా ఉండటం వంటి జాగ్రత్తలు పాటిస్తే బరువు ఈజీగా తగ్గుతారని చెబుతున్నారు. ఈ సందర్భంగా తన వెయిట్ లాస్ జర్నీలో తాను ఎలాంటి ఆరోగ్యకరమైన ఆహారాలను దూరం పెట్టడం వల్ల ఎంత తొందరగా బరువు తగ్గగలిగానే అనే విషయాలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసుకున్నారు. ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవడం, బరువు తగ్గడానికి తినడం అనేవి రెండు వేర్వేరు పరిస్థితులని నొక్కి చెప్పారు. వాటితో సరిగా వ్యవహరించాలని, అన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు తక్కువ కేలరీలు లేదా కొవ్వు రహిత పదార్థాలుగా భావించడం బరువు తగ్గే ప్రయత్నాలకు ప్రధాన ఆటంకాలని అన్నారు. అంతేగాదు క్యాలరీలు మనల్ని ఎలా తికమకకు గురిచేస్తాయో కూడా వివరించారు. మన ఆహారంలో కొవ్వులు కీలకమైనవే కానీ ఇవి కార్బోహైడ్రేట్లు లేదా ప్రోటీన్‌తో పోలిస్తే గ్రాముకు రెట్టింపు క్యాలరీలను ప్యాక్ చేస్తాయి. ఉదాహరణకు ఒక గ్రాము కొవ్వు 9 కేలరీలను ఇస్తుంది. అయితే ఒక గ్రాము కార్బోహైడ్రేట్లు లేదా ?ప్రోటీన్ 4 కేలరీలను మాత్రమే ఇస్తుంది. ఇలాంటప్పుడు విజయవంతంగా బరువు తగ్గాలనుకుంటే సముతుల్యత పాటిస్తూ..తక్కువ కేలరీలు, ఫైబర్లు?, ప్రోటీన్లు అధికంగా ఉండేలా, కొవ్వు లేకుండా చేసుకోవాలని చెబుతున్నారు. సింపుల్‌గా చెప్పాలంటే ఒక టేబుల్ స్పూన్ వెన్నలో 50 కేలరీల కంటెంట? మొత్తం మీకు ఒక యాపిల్‌తో విభేదిస్తుంది. ఎందుకుంటే..? ఇందులో ఏకంగా 90 కేలరీలు ఉంటాయి, పైగా కొవ్వు ఉండదు, ఫైబర్ పుష్కలంగా ఉండి ఎక్కువ సేపే ఆకలి లేకుండా చేస్తుంది. అందువల్ల వెయిట్ లాస్ జర్నీలో బరువుని ఆటంకపరిచే ఐదు ఆరోగ్యకరమైన ఆహారాల గురించి సవివరంగా వెల్లడించారు పోషకాహార నిపుణులు ఖ్యాతి రూపానీ. అవేంటంటే..

అవోకాడో: ఆరోగ్యకరమైన కొవ్వులు కోసం తరుచుగా సూపర్‌ఫుడ్‌గా పేర్కొన్నప్పటికీ..కేలరీల పంచ్ ప్యాక్‌ని అందిస్తుంది. ఇవి 100 గ్రాముల అవోకాడోకి సుమారు 200 కేలరీలు, 19 గ్రాముల కొవ్వులు ఉంటాయి. అందువల్ల దీన్ని డైట్‌లో చేర్చుకునేటప్పుడూ మితంగా ఉండేలా చూసుకోవటం ముఖ్యం.

స్మూతీస్: ఈ స్మూతీస్‌లో మంచి తృణధాన్యాలు, వెన్న, పాలతో లోడ్ చేసే కేలరీల లోడ్. దీన్ని ఆస్వాదించేటప్పుడూ కూడా జాగురుకతతో వ్యవహరించాలి. సమతుల్యంగా తీసుకోవాలి.

నట్ బట్టర్: ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉన్నప్పటికీ నట్ బట్టర్ శరీరానికి అదనపు కేలరీలను అందించేస్తుంది. చెప్పాలంటే వంద గ్రాములకు సుమారు 600 కేలరీలను పొందుతాం కాబట్టి తీసుకునేటప్పుడూ ఆ రోజు వర్కౌట్‌ల రీత్యా ఎంతమేర బెటర్ అనేది అంచనా వేసి మితంగా తీసుకుంటే మంచిది.

వేయించిన స్నాక్స్: వేయించిన అ?ల్పాహారం అంటే అరటిపండు చిప్స్ వంటి రకరకాల ఐటెమ్స్ విషయంలో కేలరీల కంటెంట్‌పై దృష్టిపెట్టాలని చెబుతున్నారు. ఇవి బాగా రుచిగా ఉండటంతో ఒకేసారి ఎక్కువ మోతాదులో శరీరం కేలరీను ఈజీగా పొందుతుంది.

షుగర్ ఫ్రీ స్వీట్స్: షుగర్-ఫ్రీ స్వీట్స్ కదా పెద్ద క్యాలరీలు ఉండవని చాలామంద పొరపడతారు. ఇవి కొవ్వు రహితం మాత్రం కాదు. వంద గ్రాముల షుగర్ ఫ్రీ స్వీట్స్‌లో దాదాపు 317 కేలరీలు ఉంటాయని చెబుతున్నారు పోషాకాహార నిపుణురాలు ఖ్యాతి రూపానీ. అందువల్ల ఇలాంటి హెల్తీ ఆహారాలను తీసుకునే విషయంలో కాస్త జాగురకతతో వ్యవహరిస్తూ మితంగా తీసుకుంటే తక్కువ సమయంలోనే ఈజీగా బరువు తగ్గుతారని అంటున్నారు.




## డయాబెటిస్ ఉన్న వాళ్లు ఏ పండ్లు తినాలి?

### మధుమేహ నియంత్రణకు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

ఏ వ్యాధి అయినా వచ్చాక నియంత్రించడం కంటే.. రాకుండా నివారించడమే మంచి మార్గమని అంటున్నారు వైద్యులు. కరోనా నేర్పిన పాఠం వల్ల వైరస్‌ల విషయాల్లో జాగ్రత్త పడినా.. బీపీ, డయాబెటిస్ వంటి విషయాల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండడంతో అవి ప్రతి ఒక్కరిలోనూ చేరుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్ తింటే డయాబెటిస్ వస్తుందా ? ప్రధానంగా డయాబెటిస్ ఉన్న వారు పాటించాల్సిన నియమాల గురించి తెలుసుకుందాం. మధుమేహం లేదా చక్కెర వ్యాధిని వైద్య పరిభాషలో డయాబెటిస్ వెల్లిటస్ అని వ్యవహరిస్తారు. మధుమేహం అంటే మనిషి రక్తంలో చక్కెరస్థాయి ఎక్కువగా అనియంత్రిత స్థితిలో ఉండడం. ఇది వ్యాధి కాదు. శరీరంలో ఇన్సులిన్ తగ్గడం వల్ల ఏర్పడే అసమానత. సాధారణంగా ఒక లీటరు రక్తంలో గ్లూకోజ్ 100 మిల్లీ గ్రాములు ఉండాలి. దానికంటే ఎక్కువగా ఉంటే మధుమేహం ఉన్నట్లు భావించాలి. సాధారణంగా పరిగడపున రక్త, మూత్ర పరీక్షలు చేసి గ్లూకోజ్ స్థాయి తెలుసుకుంటారు. మధుమేహంలో ప్రధానంగా మూడు రకాలు ఉంటాయి. టైప్-1, టైప్-2, జెస్టేషనల్. టైప్-1 మధుమేహం.. క్లోమ గ్రంథిలో బీటాకణాలు నశించి ఇన్సులిన్ స్రవించకపోవడం వల్ల ఈ రకం మధుమేహం వస్తుంది. సాధారణంగా జన్యు కారణాల వల్ల టైప్ 1 మధుమేహం వస్తుంది. ఆకలి విపరీతంగా వేయడం, ఉన్నట్టుండి బరువు తగ్గిపోవడం, బలహీనత, చిరాకు, వాంతులు, వికారం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. టైప్-2 మధుమేహం.. శరీరం సరైన స్థితిలో ఇన్సులిన్‌ను వినియోగించుకోలేనప్పుడు టైప్-2 మధుమేహం వస్తుంది. ఈ రకం మధుమేహం వయసు పైబడడం, ఊబకాయం, శారీరక శ్రమలేని జీవన విధానం మొదలైన వాటి వల్ల వస్తుంది. చూపు తగ్గిపోవడం, కాళ్ల తిమ్మిర్లు, మొద్దుబారినట్లు అనిపించడం, కాళ్ల మీద గాయం అయినప్పుడు త్వరగా మానకపోవడం, చర్మం మీద దురదలు అనిపించడం వంటి లక్షణాలు ఉంటాయి. జెస్టేషనల్ మధుమేహం..హార్మోన్లలో సంభవించే తేడాల వల్ల గర్భధారణ సమయంలో కొంతమందిలో వస్తుంది. ప్రసవానంతరం తగ్గిపోతుంది. అయితే ఇలా గర్భధారణ సమయంలో మధుమేహం వచ్చిన వారిలో సగానికి సగం మందిలో తరువాత వయస్సులో టైప్-2 మధుమేహం వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వారు ఆహార, వ్యాయామాల విషయంలో శ్రద్ధ వహించాలి. మధుమేహం లక్షణాలు.. తరచుగా మూత్ర విసర్జన..: శరీంలో చక్కెర మోతాదు పెరిగిపోయినప్పుడు శరీరం కిడ్నీల ద్వారా దానిని బయటకు పంపే ప్రయత్నం చేస్తుంది. దాని వల్ల తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. చర్మం పొడిబారిపోయి దురదలు పెట్టడం..: ఎక్కువసార్లు మూత్ర విసర్జన చేయాల్సి రావడంతో శరీరం ఎండిపోయి, చర్మం పొడిబారిపోతుంది. స్నిగ్ధత కోల్పోవడం వల్ల దురదలు వస్తాయి. రక్తంలో చక్కెర నిల్వలు ఎక్కువగా ఉండడం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. బ్యాక్టీరియా వంటి సూక్ష్మక్రిములు పెరిగి అంటువ్యాధులకు ఆస్కారం ఏర్పడుతుంది. మధుమేహ నియంత్రణకు సూత్రాలు.. బరువును అదుపులో ఉంచుకోవాలి. ఊబకాయులు అయిన మధుమేహ వ్యాధిగ్రస్తులు బరువును ఎప్పటికప్పుడు చూసుకోవాలి. కఠినమైన ఆహార నియమాలు, క్రమం తప్పని వ్యాయామం, ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలి. చురుకుగా ఉంటూ రోజూ అరగంట వ్యాయామం చేస్తే ప్రమాదాలను నియంత్రించుకోవచ్చు. మానసిక ఆందోళనను, ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఫాస్ట్ ఫుడ్ పూర్తిగా నియంత్రించాలి. తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు.. మధుమేహులు కాకరకాయలు, నేరేడుపండు, మెంతులు, దంపుడు బియ్యం, ముడి బియ్యం, ఆకుకూరలు, క్యారెట్ వంటి ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. మామిడి పండు, ద్రాక్ష, సీతాఫలం, సపోటా, అరటిపండు, కిస్మిస్, ఖర్జూరం, ఆలుగడ్డ, పాలిష్ చేసిన బియ్యం వంటి పదార్థాలు తీసుకోవద్దు. పాస్ట్ ఫుడ్ కల్చర్ వల్ల పిల్లలనూ మధుమేహం వెంటాడుతోంది.



# ఉదయాన్నే ఖాళీ కడుపుతో అవిసె గింజలు నానబెట్టిన నీరు తాగుతున్నారా..? ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



ఒక గ్లాసు నానబెట్టిన అవిసె గింజల నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరంపై గొప్ప ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా ? ఇది ఉదయం టీ, కాఫీకి ప్రత్యామ్నాయం. అవిసె గింజలు కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ ,ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలకు గొప్ప మూలం. అవిసె గింజలు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఖాళీ కడుపుతో నానబెట్టిన అవిసె గింజల నీరు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పీచుతో కూడిన అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడం తోపాటు జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మీ జీర్ణక్రియలో మీకు సమస్యలు ఉంటే ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం ప్రారంభించండి. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయ పడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి ఎందుకంటే వాటిలో ఫైబర్, లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ ఆరోగ్యకరమైన జుట్టును ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , బి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. వాటిలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, లిగ్నన్స్, అవసరమైన కొవ్వు ఆమ్లం ఉంటాయి. అదనంగా ఇది చర్మం చికాకును తగ్గించడంలో, మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ లెవెల్స్ ను బ్యాలెన్స్ చేయడం ద్వారా మధుమేహాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ నీటిలో డైటరీ ఫైబర్‌లు సాధారణ ప్రేగు కదలికలు, మల విసర్జన, ప్లాస్మా టోటల్, కొలెస్ట్రాల్ తగ్గడం, మెరుగైన కొవ్వు విసర్జనను ప్రోత్సహిస్తుంది. ఇది కొలెస్ట్రాల్, అన్ని కొవ్వుల శోషణను తగ్గిస్తుంది. చివరికి తక్కువ కొలెస్ట్రాల్ ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం వల్ల మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే తగ్గుతాయి. క్యాన్సర్ రాకుండా సహాయ పడుతుంది. అవిసె గింజలు శరీరంలోని ఈస్ట్రోజెన్‌ల జీవక్రియను మార్చడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సహాయపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మీరు కొన్ని అదనపు పౌండ్లను కోల్పోవాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవిసె గింజల నీరు మీ కోసం అద్భుతాలు చేస్తుంది. రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బి, ఉదయం తింటే కడుపు నిండుతుంది. మీరు వాటిని తిన్నప్పుడు మీరు మరింత సంతృప్తి చెందుతారు. ఫైబర్ అధికంగా కలిగి ఉన్న అవిసెగింజల నీటిని తాగటం వల్ల ఆకలిని తగ్గించడంలో, బరువు తగ్గించడంలో సహాయపడతాయి.



# ఆహా..భలే మజా..! ఈ తాటి ముంజలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



తాటికల్లు తెలియనివారుండరు.. వైద్యులు సైతం తాటికల్లుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. దాంతో తాటికల్లుకు ప్రస్తుతం గిరాకీ మరింతగా పెరిగింది. తాటికల్లులో ఖనిజ లవణాలు, విటమిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి రోగ నిరోధక శక్తిని పెంచేందుకు దోహదం చేస్తాయి.. ఉదయాన్నే పరగడుపున స్వచ్ఛమైన తాటికల్లు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలని పెద్దలు చెబుతుంటారు. ఇప్పటికే పలు పరిశోధనల్లో కూడా తేలిపోయింది. అయితే, తాటికల్లు మాత్రమే కాదు.. ఇప్పుడు తాటి ముంజల సీజన్ వచ్చేసింది. సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు తెల్లతెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి. చెప్పాలంటే కల్తీలేనివి, స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే.. అది తాటి ముంజలే అని చెప్పొచ్చు. అందుకే తాటిముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' గా పిలుస్తారు. తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. తాటి ముంజలలో విటమిన్ ఎ, విటమిన్ కె వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి కాలంలో శరీరం చాలా త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. అలాంటి పరిస్థితుల్లో తాటిముంజలు శరీరాన్ని హైడ్రేట్ గా మారుస్తాయి. డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి తాటి ముంజలను తినాలని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. స్థూలకాయంతో బాధపడేవారు తాటిముంజలను తినాలి. ఈ పండులో క్యాలరీ కంటెంట్ చాలా తక్కువ. తాటి ముంజలు తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలి వేయదు, ఎందుకంటే అందులో ఎక్కువ నీరు ఉంటుంది. పొట్ట సమస్యలకు తాటి ముంజలు ప్రభావవంతంగా పనిచేస్తాయి.. పొట్టను చల్లబరచడంలో చాలా మేలు చేస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను పెంచడం ద్వారా ఎసిడిటీ సమస్యను దూరం చేయడంలో సహాయపడుతుంది. తాటిముంజలు శరీరంలోని చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయి. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. దాంతో రక్తపోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లివర్ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. తాటి ముంజలు తినడం వలన చెడు కొలస్ట్రాల్ పోయి మంచి కొలస్ట్రాల్ వృద్ధి చెందుతుంది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది. అంతేకాకుండా ఇవి శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పని చేస్తుంది.

# బెల్లం తింటే మీ శరీరంలో ఏమవుతుందో తెలుసా?



మీ రోజు వారి ఆహారంలో బెల్లం చేర్చుకోవడం మంచిదని వైద్యులు అంటున్నారు. బెల్లం పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. ఇవి శరీరంలో ఫ్లూయిడ్ బ్యాలెన్స్ మెయింటెన్ చేయడం, శరీరాన్ని చల్లబరచడం, డీహైడ్రేషన్‌ను నివారించడంలో సహాయపడతాయి. బెల్లం ఒక అద్భుతమైన సహజ స్వీటెనర్. దీనిని చక్కెరకు బదులుగా ఉపయోగించవచ్చు. వాటి వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, పొటాషియం, కాల్షియం, జింక్, ఫాస్పరస్, కాపర్ మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. బెల్లం తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉండేందుకు, వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరిచేందుకు మంచిదని వైద్యులు చెబుతున్నారు. క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉండే బెల్లం తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి కూడా మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి రోజూ కాస్త బెల్లం తినటం మంచిది. ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉండే బెల్లం తినడం వల్ల ఐరన్ లోపాన్ని సరిచేసి రక్తహీనతను నివారించవచ్చు. బెల్లం తినడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అన్నవాహిక, ఊపిరితిత్తులు, పేగులను శుభ్రపరచడానికి పనిచేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బెల్లంను ఆహారంలో చేర్చుకోవడం కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బెల్లం కలిపిన గోరువెచ్చని నీళ్లలో పొటాషియం, సోడియం పుష్కలంగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ ఆహారంలో బెల్లం చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. తద్వారా బరువు తగ్గుతారు. అంతేకాదు, వేసవిలో శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండటం వల్ల కొంతమందికి మలబద్ధకం సమస్యగా మారుతుంది. బెల్లం మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. వేసవిలో తరచూగా బెల్లం కలిపిన నీటిని తాగటం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం ఒక పెద్ద గ్లాసు నీటిలో చిన్న బెల్లం ముక్కను వేసి కాస్త వేడిచేయాలి. బెల్లం కరిగిన తర్వాత, నీటిని వడకట్టాలి. నీరు చల్లారిన తర్వాత అందులో నిమ్మరసం కలుపుకుని తాగొచ్చు. ఎండలో అలసిపోయినప్పుడు ఈ నీళ్లను ఇంట్లోనే తయారు చేసుకుని తాగటం వల్ల శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది.. బెల్లంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా ఎక్కువగా ఉంటుంది.

# సంపూర్ణ ఆరోగ్యానికి పాలు, నెయ్యి, వెన్న ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసా?



మనలో చాలా మంది పాల ఉత్పత్తులు తినడానికి ఇష్టపడరు. కానీ చీజ్ తో పిజ్జా తినడానికి ఇష్టపడతాడు. పిజ్జాతో చీజ్ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కానీ రోజు వారీ ఆహారంలో పాలు, తక్కువ మొత్తంలో జున్ను వంటి పాల ఉత్పత్తులు తింటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. పాలు పోషకాల గని చాలామందికి తెలుసు. ఈ సూపర్ ఫుడ్ నుంచి జున్ను, పెరుగు, లస్సీ, నెయ్యి, వెన్న వంటి ఆహారాన్ని తయారు చేస్తారు. కానీ నెయ్యి-వెన్న, జున్ను ఎక్కువగా తినడం ప్రమాదకరం. అందుకే ఏ ఆహారం తింటే ఎలాంటి లాభాలు పొందుతారో తెలుసుకోవాలి. అప్పుడే ఆహారం సమతుల్యంగా ఉంటుంది. పాలు అధిక మొత్తంలో ప్రొటీన్లు, కాల్షియం, విటమిన్ బి12, విటమిన్ డి పాలలో ఉంటాయి. ఈ పానీయంలో ఫాస్ఫేట్, పొటాషియం కూడా ఉంటాయి. టీ, కాఫీలలో పాలు కలపడడానికి బదులు.. పాలల్లో పసుపు పొడి కలుపుకుని తాగితే ప్రయోజనాలు పొందవచ్చు. తక్కువ కొవ్వు పాలు తాగేందుకు ప్రయత్నించాలి. చీజ్‌లో ప్రొటీన్, క్యాల్షియం ఉంటాయి. చీజ్‌లో విటమిన్ ఎ, బి12, జింక్ కూడా ఉన్నాయి. ఇంట్లో తయారుచేసిన పిజ్జా, పాస్తా, శాండ్‌విచ్‌లు వంటి ఆహారాలలో చీజ్ కలపవచ్చు. పెరుగు క్యాల్షియం, ప్రొటీన్‌లతో పాటు పెరుగులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుల్లటి పెరుగు జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది. ఓట్స్, పండ్లను పుల్లని పెరుగుతో కలిపి తినవచ్చు. లేదా స్మూతీ తయారు చేసి తినవచ్చు. కానీ అందులో చక్కెర జోడించకూడదు. నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నెయ్యిలో అధిక మొత్తంలో కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మేలు చేస్తాయి. ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగవు. వెన్నజి వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. సంతృప్త కొవ్వులు కూడా ఉంటాయి. కాబట్టి తక్కువ మోతాదులో వెన్న తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వంటల్లో వెన్న, నెయ్యిని ఉపయోగించవచ్చు. ఆహారంలో పాల ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే అదన ప్రయోజనాలు పాలు, పాల ఉత్పత్తులు ఎముకల ఆరోగ్యాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. పాల ఉత్పత్తులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అవి బలమైన, దృఢమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడతాయి. పండ్లు, కూరగాయలతో పాటు పాల ఉత్పత్తులను కూడా తప్పరిసరిగా తీసుకోవాలి. ఇది అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. పేగుల ఆరోగ్యానికి ప్రోబయోటిక్స్ అవసరం. పుల్లని పెరుగు నుంచి పోషకాహారం లభిస్తుంది. పుల్లటి పెరుగు తింటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

# ఏంటి షుగర్ ఉందని కొబ్బరినీళ్లు తాగడం లేదా..



ఎప్పుడైనా జ్వరం వచ్చినా.. నీరసంగా ఉన్నా కొబ్బరి నీళ్లు తాగితే మంచి రిలీఫ్ ఉంటుంది. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు చేసే మేలు అంతా ఇంతా కాదు. కోకోనట్ వాటర్‌లో చాలా ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. వేసవి తాపం నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. నిత్యం కొబ్బరినీళ్లు తాగితే ఎన్నో సమస్యలకు గుడ్ బై చెప్పొచ్చు. అదనంగా, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎనర్జీ లెవల్స్ కూడా తక్షణమే పెరుగుతాయి. లేత కొబ్బరి నీరు - అధిక రక్తపోటును తగ్గిస్తుంది: అధిక బీపీ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగితే బీపీ త్వరగా అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. లేత కొబ్బరి నీరు మధుమేహాన్ని నియంత్రించగలదు: మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదని భావిస్తారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి మీరు ఎలాంటి సందేహం లేకుండా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. మితంగా తాగితే.. షుగర్ అదుపులో ఉంటుంది. లేత కొబ్బరి నీరు ఒత్తిడిని తగ్గిస్తుంది: ఈ రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంటి సమస్యలు, ఉద్యోగ సమస్యలు మొదలైన అనేక రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. లేత కొబ్బరి నీరు కాలేయ ఆరోగ్యం: కొబ్బరి నీళ్లను క్రమం తప్పకుండా తాగడం కాలేయానికి చాలా మంచిది. ఇందులోని పోషకాలు కాలేయాన్ని రక్షిస్తాయి. కాలేయ కణాలు చనిపోకుండా నిరోధిస్తాయి. లేత కొబ్బరి నీరు నిత్య యవ్వనం: కొబ్బరి నీళ్లలో వివిధ పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలను నివారించుకోవచ్చు. అంతేకాగ మీరు నిత్యం యవ్వనంగా కనిపిస్తారు. కొబ్బరి నీళ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. కొబ్బరి నీళ్లను తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది!.

# గంజి నీరు తాగితే ఘనమైన లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వేస్ట్ చేయరు..!

గంజి నీరు అధిక బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. గంజి నీరు మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి గంజి నీళ్లు తాగడం మేలు చేస్తుంది. గంజి నీళ్లలో ఎక్కువ మొత్తంలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇది శరీరంలోని కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గంజి నీటిలో బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. విటమిన్ల లోపం రాకుండా చూసుకోవచ్చు. పిల్లలకు గంజి తాగిస్తే చాలా మంచిది. వారి ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పసిపిల్లలు పాలు సరిగ్గా తాగకపోతే వారికి కనీసం గంజి నీటిని అయినా తాగించాలి. దాంతో వారికి కావల్సిన ఆహారం అంది శక్తి లభిస్తుంది. పోషణ సరిగ్గా ఉంటుంది. విరేచనాలు అయిన వారు గంజి నీటిని తాగితే వెంటనే విరేచనాలు తగ్గుతాయి. విటమిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న గంజి నీరు చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. గంజిలో అల్లాంటన్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. మొటిమలను నివారిస్తాయి. అలాగే ఎమినో యాసిడ్స్ ఉండటం వల్ల..రంధ్రాలను క్లెన్స్ చేసి.. చర్మాన్ని బిగుతుగా మార్చి, కాంప్లెక్షన్ ని పెంచుతుంది. గంజి నీళ్లతో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకోవడంతోపాటు మొటిమలు రాకుండా ఉంటాయి. ఇది ముఖంపై ఉన్న నల్ల మచ్చలను పోగొట్టి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. బియ్యం కడిగిన నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా, గంజి నీరు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేశ సంరక్షణలో రైస్ వాటర్ ఉపయోగించేందుకు ఒక కప్పు గంజి నీటిలో 20 గ్రాముల మెంతులు అవసరం. రాత్రంతా గంజి నీటిలో మెంతులు నానబెట్టాలి. ఆ మర్నాడు ఉదయం మెంతులను వేరు చేసి గంజిని స్ప్రే బాటిల్ పోసుకుని జుట్టు మీద స్ప్రే చేసుకోవాలి. లేదంటే, ఆ గంజినీటిని మొత్తం తలకు పట్టేలా బాగా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. కేవలం గంజి నీటిని మాత్రమే తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.



# సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

# స్థానిక సమరంలో కాంగ్రెస్‌ని భూస్థాపితం చేద్దాం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు
- చర్ల వేదికగా స్థానిక సమర శంఖారావం పూరించిన 'బిఆర్ఎస్'



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి** వరుసగా రాబోయే గ్రామపంచాయతీ, జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లో బిఆర్ఎస్ శ్రేణులుకార్యోన్ముఖులై పనిచేసి అధికార కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు నిచ్చారు. చర్ల వేదికగా జరిగిన బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రేగా ఉమ్మడి ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధు, రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డిలతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల సమర శంఖారావం పూరించారు. సభలో రేగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. ఏడాది గడిచినా ఏ ఒక్క పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయలేక ప్రజావిశ్వాసం కోల్పోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇపుడు ఎన్నికలు పెడితే బిఆర్ఎస్ పార్టీ 100సీట్లు గెలుచుకొని అధికారం చేపడుతుందని జోస్యం చెప్పారు. విధానపరమైన నిర్ణయాలతో ముందుకు పోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజావ్యతిరేకతతో ఒక్కొక్కటిగా వెనుకడుగు వేస్తున్నారని, పరిపాలనా వైఫల్యానికి ఇదే నిదర్శనం అన్నారు. ఏడాదిలోనే ప్రజావ్యతిరేకత చవిచూసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారనిరేగా హేళన చేశారు. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ నిలబెట్టిన లేదా బలపర్చిన అభ్యర్థులే గెలిచేలా గులాబీ కార్యకర్తలు కష్టపడి పనిచేసి విజయం సాధించాలని, ఈ విజయాలే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడానికి దోహద పడతాయని అన్నారు.

### రాజకీయ భవిష్యత్తు సమాధి చేసుకున్న 'తెల్లం'
### -: ఎమ్మెల్సీ తాతా మధు

నియోజకవర్గ ప్రజల ఆదరణ, బిఆర్ఎస్ కార్యకర్తల రెక్కల కష్టంతో ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావు అవగాహన లోపంతో తన రాజకీయ భవిష్యత్తుని సమాధి చేసుకున్నారని ఉమ్మడి ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఆదివారం చర్లలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. అధికార పార్టీలో చేరి తాత్కాలికంగా ఆయన ఆనంద పడవచ్చు. కానీ ఆయనకు రాజకీయ భవిష్యత్తు లేదని అన్నారు. ఇంతకు ముందు ఆయన డాక్టర్ వెంకట్రావు, ఇపుడు ఎమ్మెల్యే వెంకట్రావు, తర్వాత మాజీ ఎమ్మెల్యే వెంకట్రావు అవుతారని తాతా మధు జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన వెంకట్రావు తన స్వార్థం కోసం పార్టీ మారడం ప్రజలు గమనిస్తున్నారని, కొంత ఆలస్యమైనా భద్రాచలంలో ఉప ఎన్నిక రావడం ఖాయమని, ఆ ఎన్నికలో వెంకట్రావు ఘోర పరాజయం చవిచూస్తారని స్పష్టం చేశారు. ఆయన రాజకీయ జీవితంలో ఇదే మొదటి, చివరి పదవి అవుతుందని అన్నారు. వెంకట్రావుని నమ్మి మోసపోయిన బిఆర్ఎస్ శ్రేణులు చెక్కు చెదరని మనోధైర్యంతో పార్టీ బలోపేతం కోసం కంకణబద్ధులై పనిచేయాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశలను అడియాశలు చేసి భద్రాచలంలో గెలుపుకి మలుపుతిప్పిన చర్ల మండల బిఆర్ఎస్ శ్రేణులను తాతా మధు అభినందించారు.

### వైఫల్యోత్సవాలు జరుపుకోవాలి
### -: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం జరుపుకోవాల్సింది విజయోత్సవాలు కాదని, వైఫల్యోత్సవాలు మాత్రమే జరుపుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ విజయోత్సవాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయనందుకా అని అన్నారు. ఏడాది పాలన పట్ల కాంగ్రెస్ శ్రేణులే సంతోషంగాలేరని అన్నారు. ఇక ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజావ్యతిరేకత బహిర్గతం అవుతుందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలల పనితీరు అధ్వాన్నంగా ఉందని, పిల్లలు చనిపోతుంటే సర్కార్‌కి పట్టినట్లుగా లేదన్నారు. భద్రాచలానికి ఉప ఎన్నిక ఖాయమని, బిఆర్ఎస్ క్యాడర్ సమరోత్సాహంతో పనిచేసి భద్రాచలం గడ్డ.. బిఆర్ఎస్ అడ్డా అని మరోమారు నిరూపించాలని కోరారు. బిఆర్ఎస్ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశం క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపిందని చెప్పవచ్చు. భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడం నాయకులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. సభలో బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, గొడవర్తి నర్సింహమూర్తి, చర్ల మండల కోకన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పోలిన రాముడు, జోగిరాజు, కాకి అనిల్, ఇర్పవడ్ల రాము, చింతా నాగబాబు, ఈర్ని కృష్ణమోహన్, పంజా రాజు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలి

### మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్లు



**ఖమ్మం, డిసెంబర్01:** జిల్లాలో ఉన్న మున్నూరు కాపు కులస్తులు అందరూ ఐకమత్యంగా ఉండాలని మాజీ మంత్రి వర్మ వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారంసుజాతనగర్ గ్రామంలో మున్నూరు కాపుల కులస్తుల వన భోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా ఆయా ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవడంలో కాపు కులస్తులు ముందుండాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా కాపు కులస్తులు ఐక్యమత్యంగా ఉండి విజయాలు సాధించాలని అన్నారు. అనంతరం మాజీ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్గడాల శ్రీనివాసరావు, వనమా రాఘవేంద్ర, ఎడవెల్లి కృష్ణలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగులు, నిరుద్యోగుల

## సమస్యలపై గళం విప్పుతా

### మీ సమస్యల కోసం కృషి చేస్తా - ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



**పెద్దపల్లి,డిసెంబర్ 01** నిరుద్యోగ యువత, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అవకాశంఇస్తే పెద్దలసభలో గళం వినిపించే అవకాశం ఉందని ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కోరారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్లతో కలిసి భారీ బైక్ ర్యాలీగా నిర్వహించారు. అనంతరం ఆర్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ పదహారేళ్ల పాటు చాక్ పీస్ పట్టి ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండేందుకు పని చేశామన్నారు. గ్రాడ్యు యేట్లతో పాటు నిరుద్యోగుల సమస్యలను పెద్దల సభలో వినిపించేందుకు మీకోసం 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు. ఆశీర్వదించి శాసన మండలికి పంపిస్తే అండగా ఉండి మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నాలుగు నెలల సమ యం ఉందని మార్చి చివరిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పటి నుండి ఎన్నిక జరిగేనాటి వరకు నలుగురు కలిసిన ప్రతి చోట ప్రసన్న హరికృష్ణ ను కుటుంబ సభ్యు డిగా భావించి ప్రతిఒకరు మద్దతిచ్చేలా చర్చ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పరిధిలోని పట్ట భద్రులుపెద్దసంఖ్య లో పాల్గొన్నారు.



## ఓటీటీలో హెబ్బా పటేల్ ఫీవర్

కుమారి 21ఎఫ్ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది హెబ్బా పటేల్ ఈ ముంబై భామ ఆ తర్వాత నటిం చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకో లేకపోయినా.. ఓటీటీలో మాత్రం ఈ భామ నటిస్తోన్న సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటికే హనీమూన్ ఎక్స్‌ప్రెస్, వ్యవస్థ ట్రెండింగ్‌లో నిలుస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాయి. తాజాగా ఇదే లైన్‌లో వెళ్తోంది సందేహం. ఊరికి ఉత్తరాన ఫేం సతీశ్ పరంవేద డైరెక్ట్ చేసిన ఈ మూవీ థియేటర్లలో మంచి స్పందన రాబట్టుకోగా.. థ్రిల్లింగ్ లవ్ స్టోరీతో తెరకెక్కిన ఈ మూవీ మూవీ రీసెంట్‌గా ఈటీవీ విన్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ వారం విడుదలైన సినిమాల్లో సందేహం ముందు వరుసలో నిలిచి ట్రెండింగ్ అవుతోంది. విష్ణు వర్షిని క్రియే షన్స్ బ్యానర్‌పై సత్యనారాయణ తెరకెక్కించిన ఈ మూవీలో శ్వేతా వర్మ, రాశిక శెట్టి, శుభ శ్రీ రాయగురు, శ్రీనివాస్ భోగి రెడ్డి, సుందర్ రావు పర్చా, చంద్రశేఖర్ రావు ఇతర కీ రోల్స్ పోషించారు. ప్రేమ, నమ్మకం, షాకింగ్ ట్విస్టుల నేపథ్యంలో సాగే ఈ చిత్రాన్ని ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసేయండి.

## విధి తలిస్తే ఏదైనా జరుగొచ్చు : ప్రగ్యా జైశ్వాల్



కంచె సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రగ్యాజైశ్వాల్ ఆ తర్వాత అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. ఈ జబల్ పూర్ భామ తాను సింగిల్‌గా ఉన్నానని, తనకు ఇష్టమైన వ్యక్తితో మింగిల్ అయ్యేందుకు రెడీగా ఉన్నానని చెప్పి అందరికీ షాకిచ్చింది. ఓ ఇంటర్వ్యూలో మీరు ఒకవేళ డేట్‌కు వెళ్లాలనుకుంటే ఏ క్రికెటర్‌ను సెలెక్ట్ చేసుకుంటారని ప్రశ్నించాడు యాంకర్. శుభ్‌మన్ గిల్ పేరు చెప్పడంతోనే.. పెద్దగా నవ్విన ప్రగ్యాజైశ్వాల్.. ఎందుకు కాదు..? విధి తలిస్తే ఏదైనా జరుగొచ్చు. నేను విధిని నమ్ముతానంటూ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. ప్రగ్యా జైశ్వాల్ ప్రస్తుతం బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న డాకు మహారాజ్‌లో నటిస్తుండగా.. షూటింగ్ పూర్తయింది. ఇక అఖండ 2లో మరోసారి బాలకృష్ణకు జోడీగా కనిపించబోతుంది. రామోజీఫిలిం సిటీలో వేసిన సెట్‌లో సీక్వెల్ షూటింగ్ మొదలు కానుంది. ప్రగ్యా జైశ్వాల్ మరోవైపు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తోన్న టైసన్ నాయుడు చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# నేను ఆ తప్పు చేయలేదు...

## ఏడుస్తూ చెప్పిన నటి సాయిపల్లవి



తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో నటి సాయిపల్లవికి మంచి గుర్తింపు ఉంది. సహజ సుందరిగా ఆమె గొప్ప ఫేమ్‌ను సొంతం చేసుకుంది. సాయిపల్లి నటిం చడం మాత్రమే కాదు, డ్యాన్సిం గ్ కూడా అద్భుతంగా చేస్తుంది. పైగా ఆమె ఎలాంటి బోల్డ్ రోల్స్ చేయకపోయినా సాధా రణ పాత్రలు పోషిస్తూనే స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చు కుంది. అయితే కెరీర్ ప్రారం భంలో సాయిపల్లవి మీడియా నుంచి పలు ఇబ్బందులు ఎదుర్కొ న్నది. ఓ మీడియా సంస్థ ఆమె చేయని తప్పును చేసినట్లుగా ప్రచురిం చింది. దాంతో ఆమె తాను ఆ తప్పు చేయలేదంటూ కన్నీటి పర్యంతం కావాల్సి వచ్చింది. ఇటీవలే సాయిపల్లవి మేజర్ ముకుంద్ వరదరాజన్‌కు సంబంధించిన రియల్ స్టోరీ 'అమరన్' లో నటించింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇంతకంటే ముఖ్యంగా సాయిపల్లవి నాగచైతన్యతో కలిసి నటించిన 'తండేల్' సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ తరుణంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సాయిపల్లవి ఎమోషనల్ అయ్యింది. 'అప్పటికి ఇంకా ప్రెస్ మీట్ మొదలు కాలేదు. కెమెరాలు ఆన్ చేయలేదు. 'మలయాళం నటులంతా ఎలా తెలుగు బాగా మాట్లాడగలుగుతున్నారు..?' అని ఓ రిపోర్టర్ నన్ను అడిగాడు. దాంతో నేను మలయాళీని కాదు, మాది తమిళనాడు అని చెప్పాను. మరుసటి రోజు ఆ రిపోర్టర్ 'మలయాళీ అన్నందుకు రిపోర్టర్‌లపైన సీరియస్ అయిన సాయిపల్లవి' అని వార్త రాశాడు. ఆ వార్త నన్ను చాలా బాధించింది' అని సాయిపల్లవి చెప్పారు. ఆ వార్త ప్రచురితమైన తర్వాత రోజు చోటుచేసుకున్న ఓ ఘటన గురించి చెబుతూ సాయిపల్లి భావోద్వేగానికి లోనయ్యారు. 'వార్త ప్రచురితమైన మరుసటి రోజు ఎయిర్‌పోర్టులో నేను ఒక మహిళతో మాట్లాడాను. ఆమె మలయాళంలో మాట్లాడుతూ.. 'నేను మలయాళంలో మాట్లాడుతున్నందుకు నాపై కోప్పడకు. ఎందుకంటే నేను కేరళకు చెందిన వ్యక్తిని' అన్నది. ఆమె మాటలు వినగానే నాకు చాలా బాధేసింది' అంటూ సాయిపల్లవి భావోద్వేగానికి లోనై ఏడ్చింది. తాను చేయని తప్పుకు మానసికంగా వేదన అనుభవించాల్సి వచ్చిందని చెప్పింది. అయితే ఈ విషయం సినిమా ప్రేక్షకులకు అర్థమైందని ఆమె పేర్కొన్నది.

## ట్విస్టులతో టీవీలోకి

### రజినీకాంత్ లాల్ సలామ్ డబుల్ ప్రీమియర్

తమిళ సూపర్ స్టార్ రజినీ కాంత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం లాల్ సలామ్ ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో విష్ణు విశాల్, విక్రాంత్ ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు. లాల్ సలామ్ ఈ ఏడాది ఫిబ్రవరి 9న భారీ అంచనాల మధ్య గ్రాండ్‌గా విడుదల కాగా.. ఊహించని విధంగా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. థియేటర్లలోకి వచ్చి 9 నెలలు దాటినా ఓటీటీ డెబ్యూ విషయంలో మాత్రం డైలామా కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉంటే టీవీలో సందడి చేసేందుకు రెడీ అయింది లాల్ సలామ్. అయితే ఈ మూవీ రెండు ఛానెళ్లలో సందడి చేయనుండటం విశేషం. లాల్ సలామ్ హిందీ వెర్షన్ జీ సినిమాలో డిసెంబర్ 14 రాత్రి 9 గంటలకు ప్రీమియర్ కానుండగా.. జీ టీవీలో డిసెంబర్ 15 సాయంత్రం 4 గంటలకు ప్రీమియర్ కానుంది. అయితే ఈ మూవీ తెలుగు, తమిళ వెర్షన్లకు సంబంధించిన టీవీ ప్రీమియర్ డేట్‌పై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. మరి మేకర్స్ రానున్న రోజుల్లో ఏదైనా అప్‌డేట్ ఇస్తారేమో చూడాలి. థియేటర్లలో అంతగా ఇంప్రెస్ చేయని.. ఈ సినిమా టీవీలో ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీని లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరణ్ తెరకెక్కించగా.. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.



## మరో సినిమాతో వస్తోన్న ధృవ సర్జా

### కోర ఫస్ట్ లుక్‌తో సూపర్ హైప్



కన్నడలో సూపర్ ఫాలోయింగ్ ఉన్న యాక్టర్లలో ఒకడు ధృవ సర్జా ఇటీవలే మార్టిన్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ టాలెంటెడ్ యాక్టర్ తాజాగా మరో సినిమాతో అందరినీ పలుకరిం చేందుకు రెడీ అవుతున్నాడు. అయితే ఈ సారి మాత్రం హీరోగా కాకుండా నిర్మాతగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తు న్నాడు. ధృవ సర్జా సమర్పిస్తున్న తాజా ప్రాజెక్ట్ కోర. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీలో సునామీ కిట్టి, చరిష్మా, పి మూర్తి లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. హీరో ముఖంపై గాట్లతో సీరియస్‌గా కనిపిస్తూ.. సినిమాపై క్యూరి యాసిటీ పెంచేస్తున్నాడు. ఒరటాశ్రీ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ మరియు రత్నమ్మ మూవీస్ పతాకాలపై డాక్టర్ ఎబి నందిని, ఎఎన్ బాలాజీ, పి మూర్తి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ఎంకే మాత, మునిరాజు, నీనాసం అశ్వత్‌లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741